43

సంవత్సర చందా ౨-౦-౦

ప్రబుద్ధాంధ్ర

కలాభివర్ధనీపరిషత్తుపక్షమున ప్రకటింపఁబడు మాసపత్త్రిక
సంపాదకుఁడు—పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

౩ వ సంపుటము	రాయవరము నవంబరు ౧౯౨౩	౪ వ సంచిక

1923

విషయసూచిక

రాయవరమున, మల్లిడి సత్తిరెడ్డిగారి శ్రీ మేరీ ముద్రాలయమున ముద్రితమై
పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపఁబడినది ౧౯౨౩

కలాభివర్ధనీపరిషత్తు రాయవరము గోదావరి

ఆంధ్రవాఙ్మయోజ్జీవనమునకు నవలలు, నాటకములు, చరిత్రములు, ప్రబంధములు, విమర్శనములు, పత్రికలునూతనపద్ధతుల మీాద ప్రకటించు గ్రంథనిలయము

యజమానులు

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

గంధర్వఫార్మసీ అధ్యక్షులు ప్రబుద్ధాంధ్రాసంపాదకులు

సంవత్సరమునకు నాలుగు గ్రంథములు ప్రకటింపఁబడును. చక్కని అట్టబైండు 100 పుటలకు పోష్టేజీతో 0—6—0 ల చొప్పున ధరవేయఁబడును. నాటకములు మాత్రము ఎన్ని పేజీ లున్నను పోష్టేజీతో 0—12—0 లకు ఈయఁబడును. నూరుపుటలకు తగ్గిమాత్రముండవు. అవసరమునుబట్టి చిత్రపటములుగూడ చేర్చబడును,

వెనుకటి గ్రంథములు

		చందాదారులకు	ఇతరులకు
వారకాంత	నాటకము	0—12—0	1—0—0
వీరపూజ	చరిత్ర	0—12—0	1—0—0
శ్మశానవాటిక	నవల	0—12—0	1—0—0
*రామదేవవిజయము	నాటకము	0—5—0	0—6—0
*సాహసికరాజపుత్రము	,,	0—5—0	0—6—0
*శృంఖల	విమర్శనము	0—5—0	0—6—0

అనుబంధములు

విజయనగరరాజులకథలు	0—2—0	0—3—0
ఢిల్లీచక్రవర్తులకథలు	0—3—0	0—4—0
చిత్తూరురాజులకథలు	0—3—0	0—4—0
గోల్కొండనవాబులకథలు	0—1—6	0—2—0

*ఈగ్రంథములు మొదటికూర్పునకు మాత్రమే ఈధరలు, రెండవకూర్పున మార్చబడును.

అనాథబాలిక

అచ్చు పూర్తి అయినది. చక్కని సాంసారికనవల. గంభీర భావములు కలవు. సంఘముయొక్క పునర్నిర్మాణమునకు మంచిదారులు చూపఁబడినవి. చందాదారులకు పోష్టేజీతో రు 0—10—0 ఇతరులకు పోష్టేజీగాక రు 0—12—0

మానేజరు, కలాభివర్ధనీపరిషత్తు, రాయవరము, గోదావరిజిల్లా.

నాగరఖండము

అజీర్తికి అగ్నిమాంద్యమునకు

కడుపునొప్పి, కడుపు ఉబ్బరము, మలబంధము, ఒడలు నొప్పి, దప్పి, తాపము, ఓకిరింత, ఎక్కిళ్లు, పులిత్రేపులు, అరోచకము, వాంతులు, పోగొట్టును. అజీర్తికి అగ్నిమాంద్యమునకు సాటిలేనిది. నెలమందు 2—8—0

ముస్తకారిష్టము

అజీర్తికి అగ్నిమాంద్యమునకు

అజీర్తికి అగ్నిమాంద్యమునకు పేరుపడినది. భోజనమునకు ముందు నాగరఖండము, తరువాత దీనిని వాడిన అసాధ్యాజీర్ణములను పోవును. గ్రహణియందును విషూచియందును వాడవచ్చును. వారమునకు 1—4—0

కూష్మాండలేహ్యము

రక్తపిత్తమునకు సాటిలేనిది.

వేడిని పోనాడి నిశ్శక్తను నిగ్రహించును. శరీరము ఎండిపోవు పిల్లలకు పెద్దలకు చాలమంచిది. భోజనమునకు ముందు దీనిని తరువాత ఉశీరాసవమును వాడవలెను. పొడిదగ్గులకును పనిచేయును. నెలకు 2—8—0

ద్రాక్షారిష్టము

పొడిదగ్గులకు—రక్తపిత్తమునకు

వేడిమీద పుట్టిన దగ్గులకు దివ్యౌషధము. ఉరఃక్షతమును, గళరోగమును తొలగించును. మంచిబలకారి. కాలవిరేచనము చేసి కామోద్దీపనమును కలిగించును. అతిమధురమైనది. వారము మందు 1—4—0

కర్పూరరసము

నీళ్లవిరేచనములను కట్టుటలో సాటిలేనిది. దీనిఘనతను వర్ణించుచు అనేకులు వ్రాసియున్నారు. అమోఘము 30 మాత్రలు 1—0—0

బబ్బులారిష్టము

అతిసారములకు ముఖ్యౌషధము. కర్పూరరసముతో జోడించి వాడినచో గుణము వెంటనే కలుగును. శ్వాసకాసలకును మంచిది. వారముమందు 1—4—0

నృపవల్లభరసము

జిగట (బంక) విరేచనములు, రక్తపురేచనములు వీనిని అమోఘముగకట్టును. అతిసారమునందునుపనిచేయును. ఇంద్రియదౌర్బల్యమును తొలగించును. కామోద్దీపనము చేయును శరీరకాంతిని పెంచును. 30 మా 1—0—0

పార్థారిష్టము

హృదయరోగములకు సాటిలేదు. భోజనానంతరము మంచినీళ్లతోగాని, పాలతోగాని పుచ్చుకోవలెను. గుండెదడను నివారించుటలో పేరుపొందినది, బలకారి పుప్పుసవ్యాధులనుగూడ అతిశీఘ్రముగ పోనాడును. వారము మందు 1—4—0

మూలశంకమాత్రలు

మూలశంకవలని బాధ చెప్పతరము గానిది అనేకులు ఈమాత్రలు వాడి సుఖించుచున్నారు. అమోఘము 20 మాత్రలు 1—0—0

బృహల్లోకనాథరసము

యకృత్తు, ప్లీహ Liver and spleen వ్యాధులకుపరమౌషధము. ఉదరము, గుల్మము, కామిల, పాండువు పోవును. విఖ్యాతము తులము 4—0—0

రసమాణిక్యము

అవయవములను తినివేయు సవాయిబాధ్యములలో దీని ప్రభావము చెప్పనలవిగానిది. 18 విధముల కుష్టువ్యాధికిని అమోఘమయినమందు. ఖ్యాతిపొందినది. తులము 4—0—0

శైలుపాదిలేహ్యము

ఋతుస్రావము లేకపోవుట, అధిక పడుట, బహిష్టు కాకుండుట, ఋతురక్తము అనేకరంగులుగాపోవుట, యోనిశూలములున్నను గర్భాశయ వ్యాధుల కమోఘము నెలదినములకు 3—0—0

చంద్రోదయవర్తి

కంటిపువ్వులకు

కణికి గోంచెము నీటితో అరగదీసి కంటిలో పెట్టినచో కంటిదురదలు, పటలములు, దుర్మాంసములు రేచీకటి పోవును. 2 ఏండ్లనుండియున్న పువ్వులుకూడపోవును.
తులము 2—0—0

నేత్రామృతము

కండ్ల కలకలకు

ఎఱుపులు, ఒఱుపులు, కలకలు, దుర్మాంసములు, మున్నగువానికి ఇంతకంటె మంచిమందు లేదు. చాల మంచిది. కండ్లు మండవు. పన్నీటితో చేయబడి నది
సీసా 1—0—0

విరేచనవటి

మాత్రకొకటి. తప్పితే రెండు సుఖవిరేచనములగును. వికారము ఉండదు. నీరసముకలుగదు. కాళ్లులాగవు,
30 మాత్రలు 0—8—0

కలరావటి

గంటకొకమాత్రతో కలరా కట్టితీరును. నీళ్లవిరేచనములలోగూడ వాడవచ్చును. కలరాదినములలో ప్రతికుటుంబమున నుండతగినది. 30 మా 0—8—0

తామరమందు

ఎంతకాలమునుండి యున్న తామర అయిన రెండు పూతలలో నిర్మూల మగును. చలవమడతలు కట్టుకొన్నపుడుగూడ వాడవచ్చును సీసా 0—8—0

బడబానలవటి

వేళదాటి భుజించినప్పుడు, ఉదాత్తమయినపుడువచ్చే కడుపునొప్పికి, అన్నము జీర్ణముగునప్పుడువచ్చే పరిణామశూలకు కుఠారము 30 మా 0—8—0

జీరకారిష్టము

బాలింతరాండ్రపాలిచింతామణి. గ్రహణి, అతిసారము ఇంకను సకలసూతికలు దీనివలన తొలగి ఆరోగ్యము కలుగును. వారమునకందు 1—4—0

సారస్వతారిష్టము

మెదటికి బలము నిచ్చి జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును. ఇంద్రియదౌర్బల్యము వదచి కామోద్దీపనము కలిగించు దేహకాంతి కలిగించును. వారమునుందు 1—4—0

సూతికారిరసము

సూతికా వ్యాధులలో ప్రఖ్యాతమైనది. జ్వరము, దాహము, అరుచి, శోథ, పోనాడి ఆకలిహెచ్చించి బాలింతలను నిరోగులను గావించును. 20 మాత్రలు
2—8—0

పంచామృతరసము

ఉబ్బుజాడ్యమున ఇది ప్రఖ్యాతి గన్నది. ఉబ్బజలోదరము, జ్వరాతీసారముతో కూడిన ఉబ్బు—ఉబ్బుతో గూడి సకల వ్యాధులను తొలగించును.
30 మాత్రలు 0—12—0

బధిరాంతకతైలము

చెవిటివాళ్లకు వరప్రసాదము. చెవిలోపోటు, పోటు, దురద, చీమువగైరాలను అతిసులభముగా అరికట్టుచున్నను. విఖ్యాతమైనది. సీసా 1—4—0

భృంగామలకతైలము

తలంటులకు పుట్టినది. మెదటికి బలము, కండ్లకుచలువ, తలనరములకు బలము కలిగించుచుండును చేసినప్పుడు. శిరోజములను తెల్లబడనీయదు అధికనిద్రను పోనాడి సుఖనిద్ర కలిగించును. సీసా 1—0—0

మోహనగుటికలు

గాయకులకు, ఉపన్యాసకులకు, పౌరాణికులకు, హరికథకులకు, నటులకు గొంతుక బొంగురుపోయినపుడు చాల మంచిపనిచేయును. నోటిదుర్వాసనను అరుచిని పోగొట్టును. 30 మాత్రలు 0—8—0

ఋతుశోధక

బహిష్టు అయినపుడు స్త్రీలకు కలుగు ఋతుశూలలను అమోఘముగా కుదుర్చును. సంతానమునకు భంగము చేయు గర్భాశయవ్యాధులకు చాలమంచిమందు చాల ప్రఖ్యాతిగన్నది. 30 మాత్రలు 2—0—0

శిరీషారిష్టము

పాములు, తేళ్లు మున్నగువాని విషములకు మంచి విరుగుడు. కొందరు విషముతిని బాధపడుదురు. వారికి గూడ ఇది చాల మంచిది. సీసా 1—4—0

కఫాంతకచూర్ణము

ఉబ్బసమున ఈచూర్ణమును కాగితములోచుట్టి కాల్చి పొగ పీల్చినచో కఫము తెగిపడును. ఆయాసము తగ్గును, అమోఘము డబ్బా 0—8—0

శ్వాసకుఠారము

వాతశ్లేష్మములవలన పుట్టిన దగ్గులకు శ్వాసలకు పరమౌషధము. స్వరభంగమునకుగూడ చాలమంచిపని చేయును. 30 మాత్రలు 0—12—0

బధిరాంతకతైలము

చెవిటివాళ్లకు వరప్రసాదము. చెవిలో పోటు, హోరు, దురద, చీముపట్టుట మొదలగువానిని అతిసులభముగా అమోఘముగా కుదుర్చును. విఖ్యాతి నందినది, సీసా 1—4—0

క్రిమిముద్గరరసము

వరుసగా మూడురాత్రులు సేవించినచో కడుపులో నుండు సకలవిధముల క్రిములు (పాములు మొదలగునవి) నశించును. అగ్నిదీపనము కలుగును. 30 మాత్రలు వెల రు 0—8—0

అగరునూనె

స్వచ్ఛమైన కొబ్బరినూనెతో చేయబడినది. సువాసన వారమువరకును పోదు. 8 ఔన్సులు 1—4—0

అమృతగుటికలు

తాంబూలమున నీకు ప్రీతి యున్నదా? అదినీకు అలవాటు కలదా?

ఉన్నచో నీవు ధన్యుడవు. పడకటింట్లయందును, రాజసభలయందును, శుభకార్యములయందును, మహాయాగములయందును తాంబూలమునకు మహోన్నతసత్కారమున్నది. తాంబూలము ద్రవ్యము గురుతు. సుఖమునకు మెట్లు. ఆరోగ్యమునకు కారణము. అయితే తాంబూల మంటే వక్కలు ఆకులు మున్నమాత్రమే గాదు. నీకు నిజమైన తాంబూలము కావలెనంటే మా అమృతగుటికలు నుపయోగింపుము. అమృతగుటిక లేని తాంబూలము ఒక తాంబూలము గాదు. అమృతగుటికలవలన జిహ్వాకు రుచి కలుగును. నోటి దుర్గంధము పోవును. స్వరమునకు మాధుర్యమును, మనస్సునకు ఉల్లాసమును గలుగును. సీసా 0—8—0

శ్రీ మేరీ ముద్రాక్షరశాల, రాయవరము, గోదావరిజిల్లా 1928

సంవత్సర చందా ౨-౦-౦ Reg. No. M 1494

ప్రబుద్ధాంధ్ర

కళాభివర్ధనీపరిషత్తువక్షమున ప్రకటింపఁబడు మాసపత్రిక

సంపాదకుఁడు—పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

౩ వ సంపుటము	రాయవరము నవంబరు ౧౯౨౩	౪ వ సంచిక

నన్నయభట్టారకుడు

(కంభంపాటి అప్పన్నశాస్త్రిగారు)

నన్నయభట్టు ముద్గలగోత్రసంభవుఁడైన వైదిక బ్రాహ్మణుఁడు. ఈయన వేగినాటివాఁడు. వేదాధ్యయనసంపన్నుఁడును, అవిరళజపహోమతత్పరుఁడును, బ్రహ్మాండాదినానాపురాణవిజ్ఞాననిరతుఁడును, ఉభయభాషాకావ్యరచనాశోభితుఁడును, నై రాజమహేంద్రవరమును రాజధానిగా జేసికొని వేగిదేశము నేలిన విష్ణువర్ధనుఁడను నామాంతరము గల రాజరాజనరేంద్రుని యాస్థానకవియు పండితుఁడునై విలసిల్లెను. ఈ రాజరాజనరేంద్రుఁడు శకసం॥ ౯౪౪ శ్రావణబహుళ ౨ గురువారమునాఁడు ఉత్తరాభాద్రా నక్షత్రమున అనగా క్రీ॥శ॥ ౧౦౨౨ జూలై ౧౯ తేదీని సింహాసనమెక్కి, భాద్రపదబహుళ ౨ గురువారము ఉత్తరాభాద్రా నక్షత్రమున అనగా అగష్టు ౧౬ తేదీని పట్టాభిషిక్తుఁడయ్యెను. తదనంతర మతఁడు క్రీస్తుశకము ౧౦౬౩ వఱకు ౪౧ సంవత్సరములు రాజ్యపాలనము చేసెను. ఈతని పేరుగల ఈతని రాజ్యకాలపు బంగారు నాణెములు ఈనడుమ ఆరకాన్, సయామదేశములలో కనిపెట్టఁబడినవని ఆంధ్రకవులచరిత్ర నుడువుచున్నది; కాఁబట్టి నన్నయగూడ క్రీ॥శ॥ ౧౦౨౨ ప్రాంతమువాఁడని తెలియుచున్నది. నన్నయ తల్లిదండ్రు లెవరో ఆయనజన్మస్థానమేదో మన కెచ్చటను కానరాదు. అయినను ఈయన రాజమహేంద్రవరమునకు దగ్గర నున్న తణుకుగ్రామనివాసి యని వంగూరి సుబ్బారావుగారు తమ వాఙ్మయ చరిత్రమున వ్రాసినారు. మఱెవ్వరు నట్లు చెప్పినట్లు కనఁబడదు. ఈయన పూర్వులు రాజనరేంద్రుని పితామహులకు కులగురువులుగా నుండుచు వచ్చిరి. తన యేలికతోపాటు నన్నయభట్టును రాజమహేంద్రవరమునకు వచ్చి అపట్టణమే నివాసముగా జేసికొనియెను.

నన్నయనాఁటికిని సంస్కృత గ్రంథబృందములు చేయఁబడి యున్నవి. కాళిదాసు, భవభూతి, మాఘుఁడు, మయూరుఁడు, భారవి మున్నగువారు వ్రాసిన సత్కావ్యముల నాకాలమున అభ్యసింపని పండితు లెవ్వరును లేరని చెప్పవచ్చును. అదిగాక అప్పటికి పాణిని వ్యాకరణశాస్త్రమును, ఇతరులు వ్రాసిన ఛందశ్శాస్త్రములును, దేశమున వ్యాపించి యుండెను, ద్రావిడకర్ణాటభాషలుగూడ నిండు యా

వనమున నున్న దని పండితుల యభిప్రాయము. కనుకనే ఈమహాకవి నానాపురాణజ్ఞాననిరతుఁడైనట్లును అనేకార్థధర్మశాస్త్రముల తెఱంగెఱింగినట్లును, ఉదాత్తరసాన్విత కావ్యనాటకక్రమములు పెక్కులు చూచినట్లును, తన భారతమునందు చెప్పుకొని యున్నాఁడు. ఇతనికి కర్ణాటభాషయందును విశేష పాండిత్యము కల దని పలువురి యభిప్రాయము. ఇతనికి సహాధ్యాయుఁడగు నారాయణభట్టు సంస్కృతము కర్ణాటము, ప్రాకృతము, పైశాచము, ఆంధ్రము— ఈభాషలలో కవిత్వము చెప్పఁగల పండితుఁడై యుండెను. ఇతఁడు నన్నయభట్టునకు చేసిన సాహాయ్యము ఆసందర్భమునఁ దెలిపెదను.

మన పూర్వులు భాషాపాండిత్య మలవడిననే గాని గ్రంథరచనకు గడంగెడువారు కారు. నన్నయయును ఆకోటిలో చేరినవాఁడే. సంస్కృత భారతము ననుసరించి ఆంధ్రభారతము వ్రాసిన కవులలో నన్నయ మొదటివాఁడు. దానిని తెలిగించవలసినదని యాతనిని రాజరాజు కోరెను. అతని కోరికకు ముఖ్యకారణము ఆంధ్రభాషయందలి ప్రీతికంటె తన చంద్రవంశపురాజుల ఇతిహాసము ప్రజలకందఱకును వెల్లడికావలయు నను అభిలాష యని చెప్పవచ్చును. అప్పటి కాంధ్రదేశమున బౌద్ధ జైనమతములు ప్రబలియుండెను. బ్రాహ్మణమతవ్యాపికి ఆటంకములు ప్రబలముగా నుండెను. తన మతమునకు కలిగిన దురవస్థను తొలఁగించుటకుఁగూడ నన్నయ "విద్వజ్జనంబుల యనుగ్రహంబునంజేసి నేర్చు విధంబున నిక్కావ్యమురచించె" ననుటయునిరాధారము గాదు.

ఈభారతరచనమున నన్నయకు సాయపడిన నారాయణభట్టు విషయము పైని చూపఁబడినది. నారాయణభట్టు తనకు చేసిన సాహాయ్యమును పురస్కరించుకొని రాజరాజువలన అతనికి నందంపూడి అగ్రహారమును నన్నయయే యిప్పించియుండవచ్చును. ఆశాసనమును వ్రాసినవాఁడు నన్నయభట్టు. చెక్కినవాఁడు గండాచార్యుఁడు. ఈయగ్రహారము అతనికి రాజరాజుచేత సింహాసనమునకు వచ్చిన ౩౨వ యేట ఇవ్వఁబడినది; గాన శాసనము గావించిన నన్నయ భట్టు అప్పటివఱకు నున్నాఁడని ప్రత్యేకించి చెప్ప నక్కఱలేదు.

నన్నయ భారతరచనము ఆగిపోవుటకు ఏమి కారణ మనిన అది యిదమిత్థ మని యూహింపరానిదై యున్నది. వేములవాడ భీమకవి శాపము కారణమని కొందఱును, అథర్వణాచార్యుని శాపము కారణము అని కొందఱును చెప్పుచున్నారు; గాని నారాయణ భట్టు చేసిన సాహాయ్యమున తన మహోన్నత కృతి యందు ఆరంభమునఁ జెప్పిన కృతజ్ఞుఁడగు నన్నయ భట్టు అథర్వణాచార్యుని యెడలను, భీమన యెడలను చేసినాఁడన్న నేరములను చేసినట్లు నుడువుటకు కొంచి తియు, చెప్పుటకు ఆధారములును లేవు. అథర్వణుఁడు తన త్రిలింగశబ్దానుశాసనమున హేమచంద్రుని పేరు చెప్పుటవలన ఆతనితోఁబాటు ౧౨ వ శతాబ్దమున అనగా ౧౦౮౮ మొదలు ౧౧౭౨ వఱకును ఉన్నాఁడని కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు చెప్పుచున్నారు. వంగూరి సుబ్బారావుగారు మాత్రము అపవాదములనే పురస్కరించుకొని నన్నయకును, భీమనాథర్వణులకును సమకాలికతను చెప్పుచున్నారు.

నన్నయశైలి మృదుమధురమైనది. దానిని అందఱును "అద్వితీయ" మని మెచ్చుకొనుచునే యున్నప్పుడు అతని పద్యములను చూపుటయు, పండితులు వ్రాసిన ప్రశంసలు చూపుటయు నేమి యవసరము.

నన్నయ భారతమును యథామూలముగ ఆంధ్రీకరింపలేదు. మూలమునందలి కొన్ని కథలను తీసివేసియు, కొన్నిటిని సంగ్రహపఱిచియు, కొన్నిటిని పెంచియు నిట్లు స్వేచ్ఛగ వ్రాసియు నాతఁడు దానికి అద్వితీయతను ఘటించినాఁడు.

నన్నయభట్టురచించెనన్న యితరగ్రంథములలో లక్షణసార మను ఛందస్సొకటి. ప్రక్రియాకౌముది యను నామాంతరము గల ఆంధ్రశబ్ద చింతామణి యొకటి. ఇంద్రవిజయము, చాముండికావిలాసమునను పద్యకావ్యములు రెండు. ఇందు లక్షణసారము కాన్పించుటలేదు. ఆంధ్రశబ్దచింతామణి మాత్రము లభించియున్నది. దానికి ఎలకూచి బాలసరస్వతి యొక టీక వ్రాసెను. అది బాలసరస్వతీయ మని వ్యవహరింపఁబడుచున్నది. వాసుదేవుఁడను మఱియొక పండితుఁడు గూడ టీకవ్రాసెను. దానికివాసుదేవవృత్తియనిపేరు. పిదప కాకునూరి అప్పకవి అందలి సంజ్ఞా సంధిపరిచ్ఛేదములకు అప్పకవీయ మను పేరున అయిదాశ్వాసముల పద్యమయవ్యాఖ్యానమును రచించెను. తరువాత అహోబల పండితుఁడు సంస్కృత భాషలో నొక భాష్యమును వ్రాసెను. దాని నిప్పుడు అహోబల పండితీయ మని వ్యవహరించుచున్నారు. ఈయాంధ్రశబ్దచింతామణి సంస్కృతభాషలో ఎనుబది రెండు ఆర్యావృత్తములలో నున్నది. దానికి నన్నయభట్టీయ మనునది జనసామాన్యమున వ్యావహారిక నామము.

అయితే ఇది నన్నయకృతము కాదని వీరేశలింగముపంతులుగారు వ్రాసినారు. అనేక కారణములు వారు చూపిరి. ఈవిషయము వివాదాస్పదమైనది. ఇంద్రవిజయము ఇంతవరకు దొరకలేదు. చాముండికావిలాసము అనుదానియొక్క ప్రతిని తెప్పించి వీరేశలింగముపంతులుగారు చూచియున్నారు; గాని అది నన్నయకృతము కాదని వారు హేతువులు చూపియున్నారు. పశ్చిమాంధ్రదేశమునందలివా రెవ్వరో దానిని రచించి నన్నయపేరు పెట్టిరని వారి యభిప్రాయము.

నన్నయ ఆదికవి యగు యున్న జనశ్రుతికి కొందఱు వ్యతిరేకవాదములు చేయుచున్నారు. ఇది యింకను నవీనవిమర్శనాపద్ధతి ప్రకారము నిశ్చితము కాలేదు. అతఁడు మొదటి కవి కాకున్నను శ్లాఘ్యతరమైన కావ్యము చేసినవారిలో మొదటివాఁడని చెప్పక తప్పదు.

బ్రాహ్మణగృహిణి

దేవరకొండ జగన్నాథరావుగారు ఎం. ఏ.

క॥ శ్రీ చెలఁగను బేరరిమువ
నాచతురాస్యుండు బొడ్డునంటి వెలుంగన్
యాచకుల నోము పెన్నఁడు
బ్రోచుత ... ... నెపుడున్

క॥ ఈకోమలిశుభచరితం
బేకాదశినాఁడు నుడువనిచ్చ జనించెన్
లోకోత్తరముగ నియ్యది
యాకాశ్యపి వెలయుఁగాత నెంతయుఁదత్తమై

క॥ ఈనాతి సౌఖ్యదినముల
లో నొక్కటియొంచి యందులో నగుచర్యల్
నేనిందుఁ బొందుపఱిచెద
మానిత గుణవంతు లెలమి మన్ననసేయన్

ఉ॥ తెల్లనిచీరఁగట్టి కడుఁ
దెల్లని గిజల ,మ్రైకతోడ సం
ఫుల్లసరోజనేత్రములఁ
బొల్పగు కాటుకనీటుఁదప్పఁగా
మల్లెనువాసనగ్గురులు
మాటికిఁజిమ్మఁగ వేగుజామునన్
.....లేచి వచ్చెఁదగ
ముద్దిడి నాథునిఁ బుత్రికామణిన్

సీ॥ కంచుగంటగ మ్రోగు కంఠస్వరంబుతోఁ
బనిసేయుమని పైలవానిలేపి
కడియాలు గొలుసులు ఘల్లని మ్రోయంగ
మురిపెంపునడ బహిర్భూమి కరిగి

నల్లని మసికాంతి నలువైపులను బర్వఁ
బరిశుభ్రముగఁ బ్రేలఁబండ్లుదోమి
రాత్రి గట్టిన రకపుటొల్లియ వీడి
వేఱొక వస్త్రంబు వెలయఁగట్టి
గీ॥ నిలువుటద్దంబు చేరువనిలిచి కొంత
చెదరి యున్నట్టి ముంగురుల్ సదురుపఱచి
కాఫిఁ గాచఁగ బోయి చెంత కరుగునహహ!
పాడిపంటల వలరారు చేడెమిన్న
క॥ అంతటఁ బెనిమిటి కాఁతుని
సంతసమున నెత్తికొనుచు సల్లాపములన్
గొంత తడవుపుచ్చి యిరువు
రెంతయుఁ గాలోచితంబు లేర్పడసలుపన్
శా॥ అమ్మాయీ యిటురా గదే యనుచుఁదా
నత్యంతసంప్రీతితో
ముమ్మారున్ సుతఁజేరి ముద్దులిడుచున్
మోహంబునం గాఫి యిం
దమ్మా యంచును ద్రావనిచ్చి పిదపన్
బ్రాణేశుఁడుం ద్రావగా
నమ్మానవతి త్రావునిచ్చలునునో
య్యారంబు సంధిల్లఁగన్
సీ॥ అటుపైనవంటకై యత్తయ్యవలసిన
వస్తువు లెల్లను భద్రపఱచి
మురువుగా మగనితో ముచ్చటించుచుబిడ్డ
తలదువ్వి జడవైచి యలరఁజేసి
ఇంటనద్దెకున్న యిల్లాలిదరిఁజేరి
యోమున పోకకుఁగొంతయుపచరించి
పతి తానమాడ రానతి వేగమునలేచి
సబ్బును వేణ్ణీళ్ళు సంతరించి
గీ॥ విభుఁడు భుజియింప వరిగిన వేళయందు
ఆకుపోకల విడియంబు నమరఁగట్టి
తాను సూఁతురు లీలమైఁద్రావమూడి
కొలఁది మడిఁగట్టి వేగభుజింపనరుగు
క॥ పెనిమిటి యుద్యోగమునకుఁ
జనఁగను భుజియించి మగువచక్కఁగ విడెముం
గొని కొమరి తేఁదన పైనిడి
కొని తగసల్లాపమాడుఁ గూర్మిపతిర్పన్
గీ॥ కొమ్మయంతట నొక్కింత కూర్కుఁ జెంది
లేచి సుఖియించి సలిలంబు లీలఁ గ్రోలి
చిత్తమెలయు సు పాత్రంబుఁ జేతఁబూని
చదువునొకం తతా సరస్వతియనంగ
చ॥ పదఁపడి మామ్మగారియన
భర్త సేఫలవారమీయఁగా
ముదమునఁ గాఫి గాచి మఱి
ముద్దుపుబప్పునట్లు వోసియొ
ప్పిదమగు పచ్చడిన్సలిపి
ప్రీతి నియోగదు వేచియుండఁగా
నెదుటను వచ్చి లెవ్వ హృదయేశుఁడ సొమ్ములిడుబ్బిమీఱఁగన్
గీ॥ పతిఁయుఁ గాలు గానుసు భావమలర
నప్పదార్థములను ప్రీతి నారగించి
కేలుగడిగియు విడెంబు లీలఁదాల్చి
తిరుగఁబతియేగఁ దరుణి తాను మరలివచ్చి
సీ॥ కమ్మతావులనీను గాని మినీనూనెను
నీలంపుఁ గురులకు నెఱయరాచి
తళతళ వలరారు దంతపుఁబన్నితోఁ
గుంతలంబులు దువ్వి కుదురుపరచి
కన్నె గేదఁగి రేకమెల్లి నెత్తిఁజేరి
సింగారముగఁజిన్న సిగను వైచి
చిన్నక త్తెరతోడఁ జిఱుముంగురుల నొత్తి
చెంపలందీరుగా నంపుదిద్ది
గీ॥ మంచిగంధంపు సబ్బున మంచిదముగ
మోమునొమియు నొసటను బొట్టు పెట్టి
కనులఁ గాటుక సొగసుగఁ గలుగఁదీర్చి
వెలయుచున్యాంతి పతి రాక నిస్తరిల్లి॥

ఉ॥ పిమ్మటఁబొద్దుపుచ్చు నర
 విందదళాక్షి కొంతసేపు మో
దమ్మున గవ్వలాట లలి
 తాంగులతోఁదగ గోష్ఠి సల్పుచో
కమ్మగు పేర్మిఁగొందనక
 గారవపుంబుత్రి నలంకరించునో
యమ్మక చెల్ల! చూపఱకు
 నంద్యము గొల్పుచు నంత లోపలన్

గీ॥ సంజెకాలము గదియంగ సత్వరమున
వంటకై యత్తవలసిన వస్తులిచ్చి
పడకగదియందు దీపాళిఁబరగ దీర్చి
యింతి సుత నెత్తుకొని భర్తకెదురు చూచు

చ॥ పెనుమిటియంతరాఁగ నలి
 వేణి తొందరపడి లోనికేగి యొ
య్యనఁజని బిడ్డనందిడుచు
 నాతనిహస్తములంగొంచుఁగొన్ని మం
తనముల నాడుచున్నతనిఁ
 జద్దయురంబిలఁజేసి నీరముం
గొని మడిగట్టుకొమ్మనఁగ
 గొబ్బున నవ్విభుఁడట్లొనర్పఁగన్

గీ॥ తానుమడిగట్టి వడ్డింపఁబూనియపుడు
పతియు సుతయును నొకవెండి పళ్ళెమునఁ
గుడిచి లేవగ నందు దాఁ గూరుచుండి
పొలుపుమీఱఁగ భుజియించెఁ బుష్పబోడి

క॥ భోజనము చేసి పిమ్మట
నా జవరాలింట్లో దీసి హస్తాబ్జములన్
గాజులు గడిగి రయంబునఁ
దాఁజని పడుకింటికపుడు దద్దయుఁబ్రీతిన్

సీ॥ లలితమౌ లేఁతగులాబిరంగున నొప్పు
 చీరను జెలువారఁ జేర్చికట్టి
వన్నెగలట్టి తోడ సన్నమై నునుగాంతిఁ
 గారవిడు మల్లెచాకట్టుదొడగి
నాగరికంబు విన్నాణమై తనరారఁ
 జగుసొంపులొదవ పూలు వసపుఁదాల్చి

అతికోమలంబైన యాకు పోకలఁగూర్చి
 వింతయౌ కర్పూర విడెము నమిలి

గీ॥ నిలువుటద్దంబు చెంతను నిలిచియుంతిఁ
గురులు సవరించి కాటుక కొనలుదీర్చి
ముసిముసి నగవు మోమున మొనయుచుండ
విభునిదరికేగి నిల్చె నవ్వెలఁదియున్న

క॥ కాంతారత్నంబంతట
మంతనమున మగనితోడ మాటలు పెక్కుల్
వింతగ నుడువుచు నాతని
చెంతను జరియించె నిద్రఁ జెందెదు దనుకన్

ఉ॥ చక్కనిదైతవచ్చి నాఁటి
 చక్కని భర్తనుబొంది కూఁతునుం
జక్కఁగదానిగాంచి కడుఁ
 జక్కఁగఁగాపుర మొప్పుచుండఁగాఁ
జక్కనిదౌగుణాళిఁదగి
 చక్కఁగ...... మొప్పునొక్కటన్॥
జక్కని పేరునంబరగి
 చక్కదనంబులకెల్లనిక్కమై

సీ॥ ఉపకారమన్నఁ దానుత్సాహమునలేచి
 యొందఱికంటె ముందడుగు వేయు
పేదసాధులు రాఁగఁ బ్రియవాక్కులను బల్కి
 చేయూరబిచ్చంబు శీఘ్రమిడును
చుట్టుపక్కములందుఁ జూడఁదారానెవరైన
 నతిగౌరవంబుగ నాదరించు
ఇరుగుపొరుగు నున్న యింతులతోఁ జెప్ప
 సఖ్యభావంబును సంచరించు

గీ॥ దానదాసీజనంబులదయను బ్రోచు
తన్న మెట్టినకు నసుభవకొంద నేర్పు
కరము సిరి సంపదలతోడఁ గ్రాలుచుండు
పుడమిలోపల... ...పొగడవశమె

క॥ ఈపుణ్య స్త్రీ చరితం
బేప్రొద్దును జదువ వినిన నెల్లశుభంబుల్
ప్రాపించు సర్వజనులకు
భూపాలురకైన విష్ణు పూర్ణ కృపా సిద్ధిన్

వ్యాఖ్యానములు

దేశీయ క్రైస్తవులు—రాజకీయావేశము

ఈనడుమ డేరాడూనునివాసు లగు బారిష్టరు ఆల్‌ఫ్రెడ్ నందీగారు సికిందరాబాదులో క్రైస్తవుల సభలో నుపన్యసించుచు ఈ దేశపు క్రిష్టియనులు స్వరాజ్య సంపాదనమున ప్రవృత్తులు గాకుండుట శోచనీయమని తెల్పిరి. ఈదేశమున క్రిష్టియను మతమున గలిసిపోయిన మనవారిసంఖ్య చిన్నది గాదు. మొత్తముమీదవారిలో చాలమంది విద్యావంతులు. వారు కూడ స్వరాజ్యసంపాదనమున ప్రవృత్తు లయినచో భారతదేశపు మోక్షము సులభముగ నగును.

ఈదేశమునందే పుట్టినవి ఇతర దేశముల నుండి వచ్చినవి గాని ఈదేశమున ఇంక ననేకమతములు ఉన్నవి; గాని ఆయా మతముల వారందఱును భారతభూమిని తమ మాతృదేశముగా ప్రేమించుచున్నారు. నెమ్మదిగనో తొందరగనో హిందూదేశమునకు స్వరాజ్యము రావలయునని కోరుచున్నారు.

క్రిష్టియనులకుమాత్ర మింక నిట్టి భావములు పుట్టలేదు. జార్జిజోసెఫ్, చక్రయిచెట్టి, ఆల్‌ఫ్రెడ్ నందీలవంటి ఏకొలందిమందికో ఏపదిమందికోమాత్రము "ఇది నా దేశము. దీనికి స్వరాజ్యము కావలయును" అను భావము పుట్టియున్నది. అయితే సంఖ్యాబాహుళ్యమును బట్టి చూచిన ఇట్టి భావములు వారికింకను దూరమునందే యున్నవని చెప్పవచ్చును.

ఇందుల కేమి కారణము? ౧ వారు మిషనరీల చేతులలోనుండుట. ౨ మనవారు నిమ్నజాతులను మాటలతోడనే గాని క్రియలతో చేరదీయక పోవుట. ఈ నిమ్నజాతులు కేవలము దైవవిశ్వాసమువలనమాత్రమే ఆమతమున కలిసి రని గాని దానివలననే అందు ఉండిపోయి రని గాని చెప్పుటకు వీలు లేదు. ఒక నిమ్నజాతిమనుష్యుఁడు ఆజాతియందే యున్నపుడును క్రిష్టియనుమతములోఁ గలిసినతరువాతను ఉన్న అంతరమును చూచినచో అది సామాన్య మైనది గాదు కాకినాడ, రామచంద్రపురము, ధవళేశ్వరము, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, మదరాసు మున్నగు స్థలములు చూచినచో మిషనరీలు ఈదేశీయ క్రైస్తవులకు ఎట్టి సౌకర్యములను గలిగించుచున్నారో బోధపడగలదు. స్వరాజ్యవాంఛ చూపినచో మిషనరీలు వారిని విడిచిపెట్టెదరు. వారువిడిచినచో మరలతొల్లిటి దుస్థితి తప్పదు. పరాధీనస్థితియందలి వైభవముకంటె స్వాధీనతయందలి దాస్యము మేలను భావములు పుట్టుటకు తగిన అవకాశములు వారికి లేవు. ఇట్టి భావములు వారికి కలిగింపవలెను అనిన ముందు వారిని చేరదీసి మిషనరీలు ఇచ్చు సౌకర్యములను ఇచ్చుటకు తగు ఏర్పాటులు చేయవలెను.

ఇది చేయకుండ ఏమిచెప్పినను ప్రయోజనము లేదు. ఎంత చెప్పినను తుదకది అరణ్యరోదన మగును. క్రిష్టియను మతములో నున్న ఈదేశీయులకు ఇట్టి బోధ విరివిగా జరిగినచో ఫలముకంటె ముందు కల్లోలములు పుట్టవచ్చును. అయినను మానఁగూడదు. సముద్రమథనమున అమృతముకంటె ముందు హాలాహలము పుట్టినది. మంచిఫలములు ఎప్పుడును క్లేశపూర్వకము లైయుండును.

హిందూమాహమ్మదీయమైత్రి

ఈవిషయమునుగుఱించి మేమిదివఱలో అనేకపర్యాయములు చర్చలు ప్రకటించియున్నాము. అన్నిటను హిందువులకే నష్టము గలిగియుండుటగూడ మేము స్పష్టముగ నిరూపించియున్నాము ఇప్పుడు పత్రికలు మఱియొక ఘోరవార్తను ప్రకటించుచున్నవి.

“ఢిల్లీప్రాంతమున బీసెలుపూరులో కాళికాదేవి ఆలయమున ౫౦మంది హిందూస్త్రీలు పూజ చేయుచుండఁగా ఆరుమంది పఠాణు లగు మాహమ్మదీయులు కొంద ఆకస్మికముగ ఆస్త్రీలపైఁబడి వారిని కొట్టి బాధించిరి. చాలమందికి గాయములు తగిలినవి. వారిలో

నొకరు అచటనే చనిపోయిరి. దేవాలయము నందలి పవిత్రగ్రంథములను విలువగల సామానులను మాహమ్మదీయులు తీసికొని పోయిరనిగూడ తెలిసినది. వెంటనే పోలీసువారచటికి వచ్చి అల్లరి నడచినవైచిరి. దేవాలయమునద్ద సాయుధులగు పోలీసులు కావలి యున్నారు."

పత్రికలు వెదకినచో ఇట్టివార్తలకు కొదువయుండదు. డిల్లీలో జరిగిన దేశీయమహాజనసభ యొక్క అవసరసమావేశమున వార్తాపత్రికలు విద్వేషములను తెలుపు వ్యాసములు ప్రకటింపరాదని ప్రకటింపబడెను. హిందువులందఱునుమాహమ్మదీయుల యీనిషేధమునకు శిరములు వంచిరి; గాని దానిప్రయోజనమేమయినది? శ్రద్ధానందస్వామి యిట్లు ప్రకటించుచున్నారు. "ఆప్రకటనము వెలువడిన పిమ్మటనే మితవాదులును అసహాయవాదులునగు మాహమ్మదీయుల సంపాదకత్వమున వెలువడుచున్న పత్రికలలో హిందూనాయకులనుగూర్చి అవాచ్యములగు దూషణములతో గూడిన వ్యాసములు మిక్కుటముగ ప్రకటింపబడుచున్నవి. నాయకులప్రకటనమునసంతకములు చేసిన మాహమ్మదీయనాయకులలో కొందఱుగూడ నిట్టి దూషణములు చేసిరి."

నాగపూరులో జరిగిన బహిరంగసభలో డాక్టరు మూంజీగారు ఇట్లుచెప్పిరి. "మాహమ్మదీయులతో రాయబారములు జరిపితిమి. హిందువుల నాయకుల ఆజ్ఞానుసారము మెలఁగుచున్నారు; గాని మాహమ్మదీయులు వారి నాయకుల యాజ్ఞలను తిరస్కరించుచున్నారు. వానివలననే ఆనుకూల్యము కుదురలేదు"

హిందువులకును మాహమ్మదీయులకును తగవులు వచ్చిన ప్రతిస్థలమునందును మాహమ్మదీయుల తొందరయు పరమతాసహనమును స్పష్టముగ తెలియుచున్నవి. అయినను మనవారు ఇకను ఇంగ్లీషువారే చేయుచున్నారని చెప్పుచున్నారు. హిందువుల తిరుగుబాటు ఎక్కడను జరుగుట లేదు. అయినప్పుడీ ఘోరకలి యేమి?

అనుగనక్కఱ లేదు. "మాహమ్మదీయుల భావసరణి ఒక్క హిందూదేశముమీఁద మాత్రమే లేదు "అని మేమిదివఱలో (సెప్టెంబరు౧౯౨౩) నొకమాఱు చెప్పియున్నాము. "ట్రిపోలీయుద్ధముతో మాహమ్మదీయుల భావప్రపంచము సంక్షుభితమై పోయినది. వెంటనే మాహమ్మదీయమహాసామ్రాజ్య నిర్మాణమునకు ఊహలు కొనలు సాగినవి." అనిగూడ మేమందు చెప్పియున్నాము. ఇటీవల కెమలుపాషా విజయపు పువాదుల మీఁద టర్కీకి తటస్థించిన అనుకూలఫలితములు మాహమ్మదీయుల యీవిజృంభణమునకు బలము గలిగించినవి. హిందువులిప్పుడైన తమ స్వాస్థ్యమునకు మార్గముల నూహించుకొందురా?

ఆంధ్రసాహిత్య పరిషత్తు

ఈపరిషత్తుయొక్క పంద్రెండవ వార్షికోత్సవము గతమాసము ౧౩,౧౪ తేదిలను శ్రీతుని రాజాగారి యాస్థాన విద్యాలయములయొక్క నూతనభవనమున శ్రీవిక్రమదేవవర్మ బహద్దరువారి యగ్రాసనాధిపత్యమున జరిగినది. పండితులు చాల తక్కువగా వచ్చిరి. మఱల నొక సంవత్సరమువఱకు పరిషత్తు నిశ్చింతగా కాలము గడుపవచ్చును.

పరిషత్తునకు వార్షికోత్సవము జరుగవలసినదే. అందుల కెవరు నాక్షేపించుట లేదని తలంచెదము. స్వయముగ మాకట్టి యాక్షేపణమును లేదు. ఆంధ్రసాహిత్యపరిషత్తువంటి ధనమద్భాషాపోషక సంఘము చేయవలసిన పని అపారమై యున్నది. ప్రతిసంవత్సరమునందును చేసిన పనిని తెలిపి ప్రజలలో సాహిత్యాభిరుచి ననేకవిధముల పెంపొందించుటకు పరిషత్తు వార్షికోత్సవములుజరుపుచుండవలసినదే. శ్రీతుని రాణీగారు, శ్రీపిఠాపురముమహారాజావారు మున్నగు ప్రభువులు ఆదరించుచున్నపుడు తప్పక వార్షికో

త్సవములు జరుపవలసినదే; గాని ఆంధ్రసాహిత్య పరిషత్తు చేసిన పని యేమి?

దేశీయులకు తెలియని, తెలియఁగూడనిరహస్య కార్యముల నేమయిన పరిషత్తు నిర్వహించియున్నచో అవి రహస్యముగనే యుండవచ్చును. వానిని పెల్లగించుటకు ఎవరును పూనుకొనుట లేదు; గాని అది చేసిన బహిరంగకార్యము లేమి? తన నివేదికమునఏమి ఘనకార్యముల వృత్తాంత మున్న దని ఉపన్యాసవేదిక నెక్కి చదువుటకు కార్యదర్శి సాహసించుచున్నాఁడు? కార్యనిర్వాహకవర్గము ఏమి క్రొత్తకార్యములను తల పెట్టినది? లేకున్న పూర్తిచేయవలసిన ప్రాతకార్యము లేమి యున్నవి?

పరిషత్పత్రికవిషయముగూడ కొంచెము ప్రస్తావింపవలసియున్నది. అది మొదట మూడు మాసముల కొకతూరి ప్రకటింపఁబడినది; గాని చురుకు అధికమై మాసపత్రిక యైనది. అయితే ఇప్పుడు మరల రెండు మాసముల కొకమారు ప్రకటింపఁబడుట కేమి కారణములు తటస్థించినవి? ఆంధ్రదేశమునందలి పత్రికలన్నిటికంటె దానికి తక్కువ ప్రచారము ఉండుటకు కారణ మేమి? దేశీయు లాదరించుట లేదనిన చందాదారులు చేరుటకు అందేమి యున్నది?

వార్షికోత్సవమున నివేదించుటకు కార్యదర్శికి ఏమియు లేకపోయిన పోనిండు. గౌరవమునిమిత్తము కార్యదర్శిపదవిని వహించినవారిని గుఱించి యేమి చెప్పుటకును ధర్మము గాదు. అయితే ఈపరిషత్తు వార్షికోత్సవమున నైన ఏమి చేయుచున్నది? ఏవో పెద్ద వ్యాసములను తయారుచేయించుట. కర్తలురాక పోగామూల బెట్టుట. వచ్చినవారికి టూకీగా విషయము నెఱింగింపు మనుట. సాహిత్యచర్చలు లేకుండుట. గత వత్సరమున తమకుఁదామై గ్రంథకర్తలుఁ ప్రకటించుకొనిన గ్రంథము లైన విమర్శింపకుండుట. వాఙ్మయమున కవసరమైన గ్రంథములనువిస్తరింపకుండుట. ఇంక నింతకంటె వార్షికోత్సవములలో నేమి విశేషము జరుగుచున్నది? గతవార్షికోత్సవమునకు యాజమాన్యమును నిర్వహించినవారు పరిషత్తుయొక్క స్థితిని చక్కఁగవర్ణించియున్నారు. అట్లయినప్పుడైనపరిషత్తు యథాపూర్వముగ నుండుటలో చాల చమత్కార మున్నట్లు తోచుచున్నది.

తుదకు పరిషత్తునుగుఱించి చెప్పుటకు ఏమియుఁ గాన్పించుట లేదు. ఆంధ్రులయొక్క సాహిత్యపరిషత్తు యింక నిట్లెంతకాలము ఉండునో చూచెదము.

దైవప్రార్థనము

సీ. ఏకమత్యప్రభావామృతవర్షము
        శ్రోత్రపర్వోత్సాహసౌఖ్య జల్లుచుండ
కలముఖాగతదివ్యకవితాశకుంతము
        పరమశోభనగీతిఁ బాడుచుండ
స్ఫురదుత్తమగ్రంథపుష్పముల్ పెల్లెడ
        జ్ఞానసౌరభమును జల్లుచుండ
భారతమాతాపాదపద్మశాంతము
        యువపీఠిపరితోషమొసఁగుచుండ

గీ. జనమనోవనభూములు సద్గుణాంగ
సమితి విస్తారకాంతి, విశాలఘనవ
మందు ప్రసరించు నెన్నఁడో యనుచు నెదురు
చూచుచున్నాము దేవ విశుద్ధమతిని.

సీ. అర్థించెదము జ్ఞాన మఖిలప్రసిద్ధస
        ద్గ్రంథావలోకనశ్రద్ధఁ జరిపి
ఒనరించెద మసాధ్యఘనకార్యజాలంబు
        వనగతజ్ఞానపాటవము జూపి
చాటించెదము పూర్వశాస్త్రోన్నతివిమృదు
        వాణీసుయవ్యాసపాళి వ్రాసి
పారగాంచెదము దుర్వ్యవహారసంఘంబు
        ధర్మప్రబోధముల్ తెలుచు నెలసి

గీ. సత్త్వమును శాంతి నెలకొల్పి సభ్యతొప్ప
దంబుగా నేర్చుకొనియు స్వదేశమున్ దేవ
అలఘుశక్తియుతం బయి యర్థిజనుల
శాంతికై లనో సంగు నీదయ గలిగియున్న

(బాలసరస్వతి హైదరాబాదునందలి అముద్రితసచిత్రమాసపత్రిక)

కీర్తిశేషులు శ్రీ చెలికాని లచ్చారావుగారు

మహోదార హృదయులగు లచ్చారావుగారు అకాలమరణము వాతఁబడిరని తెలుపుటకు వగచుచున్నాము. వీరి నాంధ్రులలో ఎరుగనివారు లేరు.

లచ్చారావుగారు చేసిన వాఙ్మయ సేవ అనన్యసాధారణ మైనది. ఆంధ్రదేశమునందు ఇంక ననేక పరిశోధకు లున్నారు; గాని వారికిని లచ్చారావుగారికిని చాల భేద మున్నది. భాషాపోషకు లైన ప్రభువులు గూడ అనేకులు ఉండినను వార లను వీరితో పోల్చుటకు వీలు లేదు.

లచ్చారావుగారు భాషాపోషకులలో భాషాపోషకులు. వాఙ్మయనిర్మాతలలో వాఙ్మయనిర్మాతలు. వాఙ్మయపరిశోధకులలో వాఙ్మయపరిశోధకులు. లచ్చారావుగారు తమ సంపదను, తమ కల్పనాశక్తిని, తమ విమర్శనపాటవమును వాఙ్మయమువిషయమున ఉపయోగించిరి. ఈ కారణమువలననే వారు ఆంధ్రులలో అద్వితీయులైరి.

నిజముగా లచ్చారావుగారి పేరు ఆంధ్ర వాఙ్మయమున ఎప్పటికిని శిలాక్షరమై యుండును. కృష్ణరాయనితరువాత స్వహస్త పరహస్తములతో అనన్యభాషాసేవఁ గావించినవారు లచ్చారావుగారు ఒక్కరే కాన్పించుచున్నారు.

లచ్చారావుగారు ఆంధ్రపరిశోధక మహామండలిని నెలకొల్పిరి. శ్రీరామ విలాస ముద్రాక్షరశాలను నెలకొల్పిరి. అముద్రితాంధ్రసర్వస్వమును ప్రారంభించిరి. ఆంధ్రభాషావిలాసినీపత్రికను ప్రారంభించిరి. ఈతీరునవారు నాలుగుద్వారములనుండియు మాతృమూర్తిని దర్శించిరి. వారి జన్మ ధన్య మైనది.

లచ్చారావుగారు ఇంకను జీవించి యుండినచో వాఙ్మయమునకు అనేకోన్నతాలంకారములు లభించియుండును.

ఈవిద్వత్ప్రభువు కుటుంబమునకు మాసానుభూతిని తెలుపుచు వీరి యాత్మకు ఈశ్వరసాయుజ్యము కలుగఁ గోరుచున్నాము.

నీ మగని పేరు చెప్పు

ఈనడుమ శాసనసభకు సంబంధించిన యెన్నికల సందర్భమున మదరాసునగరమున వోటు నిచ్చుటకు వచ్చిన స్త్రీలను కొందరు పోలింగుఆఫీసరులు "నీ మగనిపేరుచెప్పు" అని యడిగినట్లు తెలియుచున్నది. దేశీయు లపేరులు ఆఫీసరుల చర్యను గర్హించుచున్నారు. పత్రికలు విమర్శించినవి.

ఆయాఫీసరులయెడల మనము వెంకిళనము నాలోచించుట యెందులకు? వారి కష్టములనుగూడ

నునము గమనింపవలయును. వచ్చినస్త్రీలు నిజమైన వోటరు అగునా కాదా? అని తెలిసికొనుటకు వారు అట్లు అడిగియుందురు. వారి పూచీ అంతవఱకే. ఆ ప్రశ్నకు సమాధానము వచ్చిన వారికి చాలును. అయితే ఆమె నిజమైన వోటరు కాదనుకొందము. వెటికి రాని యొక స్త్రీ పేరు చెప్పుకొని యామె వచ్చును. అప్పుడు ఆమె నీమగని పేరు చెప్పు మనినతానే స్త్రీ పేరు పెట్టుకొనివచ్చెనో ఆ స్త్రీ మగని పేరే చెప్పిన ఇక చేయవలసినదేమున్నది?

స్త్రీలకుగూడ స్వాతంత్ర్యము కావలయు నని నప్పుడు ఇట్టి చిక్కులు కొన్ని తప్పవు. శక్తి యున్నంతవరకు తప్పించుటకును, తప్పించుకొనుటకును ప్రయత్నములు జరిగినచో కొంచెము లాభము కలుగ వచ్చును. తనభర్తపేరు అడిగెదరని వోటు నిచ్చుటకు వచ్చిన స్త్రీకి తెలియకున్న ఆమెను తీసికొని వచ్చినవారి కైన తెలిసియుండును. తెలిసియుండ వలెను. ఆమె చేతగాని తాము గాని ఆమెభర్తపేరు చీటిమీద వ్రాయించి అడిగినప్పుడు పోలింగుఆఫీసరు మీఁదఁ బడవేసిన తకల్లోలమునకు కారణము తప్పి పోయియుండును. అయితే వారు అట్లు చేయకున్నచో లజ్జావతి యగు తన హిందూరమణి గౌరవము నిలుపుటకు పోలింగు ఆఫీసరుగూడ ఒక యుక్తి చేయవచ్చును. వోటు నిచ్చుటకు వచ్చిన స్త్రీయొక్క మగనిపేరు జాబితాలో నెట్లున్నదో అది చదివి "ఇదియేనా నీభర్త పేరు?" అని యడిగిన మఱియు సరసముగ నుండియుండును. ఇన్ని మార్గము లుండఁగా పోలింగు ఆఫీసరు మాజిస్ట్రేటుకోర్టులో ఎడుటిప్లీడరు అడ్డసవాళ్లు వేసినట్లు "నీమొగుడుపేరు చెప్పు" అను టలో స్వారస్యము లేదు. పదిమందిలోను "నీపెళ్లాం పేరు చెప్పు" అని యే పెంకిస్త్రీ యైన అడిగినచో తన కెట్లుండునో ఆపోలింగుఆఫీసరు తలఁచికొని యుండవలసినది. అట్టిది చేయనపుడు దేశీయుల తిరస్కారము ననుభవించుట తప్ప వేరు గతి లేదు -

—తార్కికుఁడు

లొట్టిపిట్టన్న కథ

శ్రీకంఠుఁడగు మా మేనల్లుఁడు పోతా వీరలక్ష్మి నరసింహము ఇట్లు చెప్పెను.

"అనగనగా వొక లొట్టిపిట్టన్న. ఇద్దరు పెళ్లాలు. పెద్దపెళ్లాం వచ్చి "లొట్టన్నా, లొట్టన్నా, భోజనానికి రా" అంది. ఆపాంగా "సంజికానా, నన్ను లొట్టన్నా అంటావా" అని నరికేసి గోతులోకప్పెట్టేడు. చిన్నపెళ్లాంవచ్చింది. "లొట్టన్నా లొట్టన్నా భోజనానికి రా" అంది. రెండు ముక్కలు చేసి గోతులో పాతిపెట్టేడు. నాలుగు తోటకూర కంటా లవేయి. పుకుపోంచుకున్నాడు. కతేమత లొట్టన్నా అంది. ఇంకా చావలేదని నాటులో వుయిలేదు. బుడబుడ లొట్టన్నా అంది. అంతేనూ—ఇంకాచావలేదని ఇల్లు తగలపెట్టుకున్నాడు. బగ్గులొట్టన్నా అంది"

దీనిని కాకపక్షుధరుఁడగు (నరసింహము) అన్న సుబ్బారావు ఇట్లు సవరించి చెప్పెను.

"అనగనగా వొక లొట్టన్న. ఇద్దరు పెళ్లాలు. లొట్టన్న సభ తీర్చుకొని కూచుని వుండగా పెద్దపెళ్లాం వచ్చి "లొట్టన్నా లొట్టన్నా భోజనానికి రావా" అంది. "లంజికానా నన్ను లొట్టన్నా అంటావా" అని రెండుముక్కలుక్రింద నరికి గోతులో కప్పెట్టేను. మళ్లీ చిన్న పెళ్లాం వచ్చింది. "లొట్టన్నా, లొట్టన్నా భోజనానికి రావా" అంది.

అంటేనూ? "లంజికానా, నేను సభ తీర్చుకుని కూచుంటే నువ్వు లొట్టన్నా అంటావా" అని రెండు ముక్కలు కింద నరికి గోతులో కప్పెట్టేడు. ఆ ముక్కలు నాలుగు తోటకూర స్తంభాలయేయి. ఆ స్తంభాలు పులు సొండుకున్నాడు. వుడికేటప్పుడు "కుతకుత లొట్టన్నా" అంది. అంటే "లంజిల్లారా, ఇంకా చావలేదా" అని ఆపులుసు కుక్కకి పోశాడు. అది "బొంయి లొట్టన్నా" అంది. కుక్కని రెండు ముక్కలు చేసి కప్పెట్టేడు. అవి తాటిచెట్లయేయి. గాలేసినప్పుడల్లా తాటి ఆకులు "రుంయి లొట్టన్నా" అన్నాయి. లంజిల్లారా, ఇంకా చావలేదా" అని తాటిచెట్టు తెగ్గొట్టి ఆకులతో ఇల్లు నేసుకున్నాడు. వానొచ్చినప్పుడల్లా "టపటపలొట్టన్నా" అంది. అంటే ఇల్లుకిగలపెట్టుకున్నాడు. "భగ్గు లొట్టన్నా" అంది. ఇంకా "చావలేదా" అని నూతులో వురితేను. "బుడబుడ లొట్టన్నా" అంది.

గ్రంథములు--పత్రికలు

ఈ రెండు గ్రంథములును మా కార్యస్థానము నలంకరించినవి.

మర్యాదనిర్వాపణము—గ్రంథకర్త తి. న. చక్రవర్తి శ్రీనివాసరంగాచార్యులు గారు. గ్రంథము వెల 0—6—0. వలయువారు గ్రంథకర్త గారి పేర ఊలపపాడు -(Via) కావలి నెల్లూరు జిల్లా అని వ్రాసికోవలెను. తప్తచక్రాంకనము శాస్త్రీయమని ఆచార్యులు గారు ఇందు చెప్పియున్నారు. అయితే ఆచార్యులుగారు ఈవాదమున పాల్గొనుట మేము అంగీకరింపఁజాలము. "వివాదశ్చ వివాహశ్చ సమయోరేవ శోభతే"

స్వరాజ్యగోవిందములు—గ్రంథకర్త ధవళేశ్వరపు సోమలింగాచార్యులుగారు. వెల 0—1—6 సహాకారమును గురించి వ్రాయఁబడిన పాట. యిది వలయువారు ధవళేశ్వరపు వీరేశలింగం అండుసన్సు రాజమండ్రీ అని వ్రాసికోవలెను.

ఈక్రింది పత్రికలను మేము ఆనందముతో అందుకొనుచున్నాము.

తెలుగుపత్రిక—సంపాదకులు సి. వి. కృష్ణారావు బియే. బియల్ గారు. రంగూనునగరమున ప్రతి శనివారమున ప్రకటింపఁబడును. చందా పత్రికలో తెలుపఁబడలేదు. బర్మావార్తలు తెలిసికొనుటకు చాల ఉపయోగించును. బర్మాలోనున్న తెలుఁగువారికి మంచి జ్ఞానప్రచారకము. వలయువారు సంపాదకుల పేర 77|38 వీధి. రంగూను అని వ్రాసికోవలెను.

రెడ్డిరాణి—సంపాదకులు మల్లిడి సత్తిరెడ్డిగారు. రెడ్డిసంఘమును ఆంధ్రసంఘమును ఉన్నతికి దెచ్చుటకుఁ బ్రారంభింపఁబడిన సచిత్రమాసపత్రిక. ప్రథమసంచిక చక్కగా నున్నది. గతమాసమునందే ప్రారంభింపఁబడినది. సంవత్సరమునకు చందా 3—0—0. వలయువారు రెడ్డి బదర్సు—రాయవరము. గోదావరిజిల్లా అని వ్రాసికోవలెను.

సరస్వతి—సంపాదకులు శ్రీరాజా వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాదబహాదరు మన్నెసుల్తాన్ జయంతిపురం జమీందారుగారు. ఆఱవసంచిక మాకందినది. చక్కగనున్నది. చందా 2—8—0 వలయువారు పత్రికాధిపతుల పేర ముక్త్యాల కృష్ణాజిల్లాకు వ్రాసికోవలెను.

ఆయుర్వేదపత్రిక—సంపాదకులు ఆయుర్వేదరత్న పండిత బి. శ్యామసుందరరావు, బి. కేశవ పారాయణగార్లు. ఆయుర్వేదముయొక్క పునరున్నతిని సాధింపఁ బ్రారంభింపఁబడిన మాసపత్రిక. చందా 1—8—0. వలయువారు ఆయుర్వేదౌషధాలయము, బరంపురం గంజాంజిల్లా అని వ్రాసికోవలెను.

ధన్వంతరి.—సంపాదకులు ఆచంట లక్ష్మీపతి బి. యే. యమ్ బి. సి. యెం గారు. ఇది మొదట వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారిచే ప్రారంభింపఁబడినది. వారి యనంతరము మద్రాసు ఆయుర్వేదకళాశాల ప్రిన్సిపలు లక్ష్మీపతిగారు నడుపుచున్నారు. వైద్యవిషయిక మగు గొప్ప పత్రిక. చందా 5—0—0. వలయువారు పత్రికాధిపతులు పేర 41 హారిస్‌రోడ్డు మౌంటురోడ్డు మద్రాసు అని వ్రాసికోవలెను.

ఉపాధ్యాయబోధిని—సంపాదకులు మంత్రిప్రగడ సాంబశివరావు బి. యే. యల్. టి గారు ఉపాధ్యాయులకు మంచి యుపయోగకరమయిన మాసపత్రిక. చందా 2—8—0. వలయువారు పత్రికాధిపతులపేర గుంటూరునకు వ్రాసికోవలెను.

కళ—సంపాదకులు పా. వేం. రాజమన్నారు బి. యే గారు. కళలకు నూతోన్నతిని సంఘటించుటకు ప్రారంభింపఁబడిన మాసపత్రిక చక్కని చిత్రపటములు అనేకములు చేర్పఁబడుచున్నవి. రచనలనుగురించి శ్రద్ధవహించువనో ఆంధ్రమున అద్వితీయము కాఁగలదు. చందా సంవత్సరమునకు 5—0—0. వలయువారు పత్రికాధిపతులపేర 103 అణ్ణాపిళ్ళవీధి. మద్రాసు అని వ్రాసికోవలెను.

బాలసరస్వతి—సంపాదకులు కంభంపాటి అప్పన్నశాస్త్రిగారు. ఇది హైస్కూలువారులో ఆంధ్రయువకులచే నడుపఁబడుచున్న అముద్రిత సచిత్రమాసపత్రిక. దీనినుండి మేమప్పుడప్పుడు పద్యములు మున్నగునవి ప్రకటించుచుందుము. ఈసంచికలోని దైవప్రార్థనము దానిలోనుండి తీయఁబడినదే.

కథ

అనగనగా కల్లూరి వెంకటరావు అని ఒక బ్రహ్మచారి రాజమహేంద్రవరములో ఉండేవాడు. బియేపరీక్షకు చదువుచుండగా అతనికి ఒక వితంతువుమీద మోహము కలిగినది. అంతటఆతఁడు యుక్తిచేసి ఆమె యింటికి రాకపోకలు మొదలు పెట్టెను. వేళాకోళాలు లంకాకాండరామాయణాలు ప్రారంభమైనవి. ఇంట్లో ఎవరును లేనప్పుడు ఇద్దఱుఁగూడఁ బలికికొన్నారు. పెండ్లినిశ్చయమైనది.

అయితే మఱునాఁడే ఆమె మేనమామ యింటికి కాకినాడ వెళ్లవలసి వచ్చినది. అక్కడ ఆమెకు జబ్బుచేసి హెచ్చుకాఁగా తండ్రి రాజమహేంద్రవరము తీసికొనివచ్చెను. వేంకటరావుఆమెను చూచుటకు వెళ్లి మంచముమీదనే కూర్చుండెను. ఆమె అతనిచేతులలో తనచేతులనుంచి ప్రాణములు విడిచినది.

తరువాత అతఁడొకనాడు కోటిలింగాలకు స్నానమునకు వెళ్లి వచ్చుచుండగా ఒక బీదబ్రాహ్మణుని మీదనుండి గుఱ్ఱపుబండిపోయెను. వేంకటరావు అతనిని ఆసుపత్రికి తీసుకొనివెళ్లెను; గాని అతఁడు బ్రతుకలేదు. చచ్చిపోవుచు ఆబ్రాహ్మణుఁడు తన కొమార్తను వేంకటరావునకు అప్పగించెను.

ఆమె అతనియింట చాల నమ్మకముగా పెరుగుచుండెను. వేంకటరావునకు ఇద్దరు ముగ్గురు పిల్లనిచ్చెదమని వచ్చిరి. తుదకాతఁడు ఆమెను పెండ్లియాడుటకు నిశ్చయించుకొనెను. వేంకటసోమయాజి అనే పెద్దరు ఆమెను వేంకటరాయని కిచ్చి మహావైభవముతో పెండ్లిచేసెను.

ఈకథ చాల చమత్కారముగా వెంచి వ్రాయఁబడినది. గ్రంథము పేరు అనాథబాలిక. పోస్టేజీ గాక వె. 0—12—0

"నామాట కొట్టేస్తావా తమ్ముడూ?"

"నువ్వు అలా అంటే నేనేమి చెప్పగలను అన్నయ్యా?"

"చెప్పడానికేమి వుందీ? అంతా తిరస్కారమూ, స్వాతిశయమూను. నాలుగు దినాలనుంచి చెబుతూ వుంటే లక్ష్యపెట్టకుండా వున్నావు—"

"నేను చేయతలచిన పని అకార్యకరణమనే యింకా భావిస్తున్నావా చిన్నన్నయ్యా? నువ్వు పట్టుదలతో ప్రధానంగా తలుస్తున్నావు. నువ్వు తెలవనివాడవు కావు. నేను వివరించి చెప్పవలసినది యేమీ లేదు."

"ఎందుకు లేదు? నీయెదట మేము బుద్ధిహీనులమై పోయినాము—"

"అలాంటిమాటలెందుకంటావు అన్నయ్యా?"

"పుట్టిన వంశం యెలాంటిదో, వర్ణంయెలాంటిదో తెలుసుకోనక్కర్లేదూ? పూర్వులంతా యెలా మసులుకున్నారో చూసుకోనక్కర్లేదూ?"

"నువ్వు పెద్దవాడవు కనక యేమన్నా నేను పడవలసిందే; గాని నౌకరీ మనవంశమర్యాదకి తగినదేనా? అది బ్రాహ్మణధర్మాల్లో చేరినదేనా?"

"బుద్ధి తక్కువ వచ్చి నీతో మాట్లాడేను. నన్ను క్షమించు. నీకు మంచీ చెడ్డా చెప్పడానికి మాకర్హత యేమి వుందీ? మాకళ్ల యెదుట పుట్టేవు. మాకందరికీ ధర్మాలు చెబుతున్నావు సరే—"

"ఏమిటో! "మనం చెప్పిన మాట వినక పోవడం యేమిటి?" అన్న అహంకారం తప్ప నీ మాటల్లో మరేమీ అర్థం లేదు. వ్యవసాయంలో ప్రవృత్తి నశించిపోయినట్లు విచారించడానికి కారణం యేమీ లేదు. పెద్దవాళ్లు యుక్తాయుక్త విచారణ చేయకుండా మాట్లాడితే కష్టంగా వుండక మానదు."

"ఔనోయీ, నువ్వు మా పెద్దతనం యేమి అట్టేపెట్టేవూ? చెవులు చిల్లులుపడే మాటలు పలుకుతున్నావు—"

"మీ పైఅధికార్ల పలికేమాటలుకంటే—"

"ఛీ! నీయెదట నుంచోవడంకూడా బుద్ధి తక్కువే"

ఇట్లు చెప్పి రామారావు రెండవఅన్న లోపలకు వెడలిపోయెను. రామారావు హృదయమునకు బల్లెపుపోటు తగిలినట్లయ్యెను.

౨

అతఁడు యఫ్. యే. చదువుదు ఇంగ్లీషు మానివేసెను. "నౌకరీ చేస్తే గాని సాగదన్న మాట లేదు. వున్న భూమి వ్యవసాయం చేసుకుంటే భుక్తి ముక్తి కూడా వున్నాయి" అని యాతఁడు నిశ్చయించుకొనియెను. పరీక్షకు దరఖాస్తు చేయవలసిన సమయములో నాతఁడు ఈనిశ్చయము చేసికొని కాలేజీ విడిచివచ్చెను.

రామారావునకు ముగ్గురు అన్న లుండిరి. ఆ ముగ్గురును పట్టపరీక్షాసిద్ధులై సర్కారులో పెద్ద నౌకరీలలో నుండిరి. తండ్రికూడ ఒక జమీందారునొద్ద అంతరంగికమంత్రియై యుండెను. తరతరముల అతని కుటుంబ మంతయును ఉద్యోగధర్మములతో నిండి యుండెను. రామారావుమాత్రము అందులకు వ్యతిరేకించెను. తల్లికూడ అనేకవిధముల చెప్పి చూచెను; గాని ప్రయోజనము కలుగలేదు.

రామారావుతండ్రి రాయవరముగ్రామమున వదిపుట్ల భూమి సంపాదించెను. "నేను చదువు మానివేశాను. మీరు మీవుద్యోగాలు చేసుకుంటూ యథేచ్ఛగా వుండవచ్చును. నేను మనభూమిలో కొంత తోటయేమ వ్రాయిస్తాను. క్రమంగా మనభూమి అంతా నేనే దున్నుతాను" అని అన్నలకు బాబు

ప్రాముఖ్యంగా ముందు పెద్దన్న వచ్చి అతని బుద్ధి మరలింపఁజూచెను. లాభము లేకపోగా అతఁడు తంతి గొట్టి తక్కినవారిని రావించెను. అందఱును రామారావు ప్రయత్నములను పూర్వపక్షము చేయుటకు ప్రయత్నించిరి. అయినను ప్రయోజనము కలుగలేదు. రామారావు పట్టిన పట్టు విడువలేదు. అన్నలకు కోపము వచ్చెను. "మాభూమి దున్నడానికి నీకు అధికారము లేదు" అని వారు చెప్పిరి. "చూస్తాను" అని జవాబు చెప్పి రామారావు వ్యవసాయోపకరణములను సంపాదింపఁబూనెను. చేయునది లేక వారు తమ ఆస్తిని పంచుకొనిపోయిరి. "ఈమాటు స్వేచ్ఛ. ఇంక నన్ను జవాబుల్పు లడిగేవాఁడు లేడు" అని రామారావు సంతోషించి తన వాటాకు వచ్చిన రెండుపుట్లభూమిని దున్నించుటకుఁ బూనుకొనియెను.

రామారావు అత్తగారుకూడ చాల చెప్పించినను లాభము కలుగలేదు. ఆమెభర్త చాలకాలము తహస్సీలుదారీ చేసి చాల ధనము సంపాదించి పోయెను. ఆకాలములో కనకమ్మ భర్త సంపాదించిన లంచపురూపాయలను రెండుచేతులతోడను గూడ లెక్కింపలేక విసిగిపోయెడిది. ఆమెగూడ స్వయముగ లంచములు పుచ్చుకొని ఆ నేకుల యుద్యోగములను తీయించివేయించి ఆ నేకుల కిప్పించెను. రామారావు తన భర్తవలె డిప్యూటీకలెక్టరీ కాకున్న మానె తహస్సీలుదారీ యైన చేసి లంచములు పట్టి ధనము సంపాదించవలె ననియును తన రెండవ కొమార్తె యగు వేంకటలక్ష్మి తనవలెనే ఆరూపాయలను లెక్కించి జాగ్రత్తచేసికొనుటలో మునిగియుండవలె ననియు నామె కోరకగ్గొ యుండెను. ఎట్టి కోరిక కెట్టి ఫలితము!

౩

ఒకనాఁడు బజారుపనిమీఁద రామారావు రాజమహేంద్రవరము వెళ్లెను. అత్తగారు పూర్వపు టాదరణము చేయలేదు. ముఖమున చిఱునగవు అంకితము కాలేదు. "అదే కారణ" మని యాతఁ డూహించుకొని తాను వందులకు తగినట్లు ప్రవర్తింపఁ జొచ్చెను. భోజనసమయమున కనకమ్మ ప్రస్తావము తెచ్చెను.

"వ్యవసాయం చేసి బతకడం మంచిదా? మావంశంలో ఎవ్వరూ ఎరుగరు. మీవంశంలోకూడా అలాంటివారే అనుకున్నాను మొదట"

"ఇప్పుడెలాంటి దనుకుంటున్నారూ?"

"తెలుస్తూనే వుందికదూ?"

"అయితే మీరు చాలా మోసపోయే రన్నమాట. అందుకు నేనేమి చేయగలనూ?"

"మామర్యాద నిలపు మని చెబుతున్నాను"

"మీమర్యాదకి నేను భంగం తేవడం యేమిటీ? అలా అన్నా రేమిటండీ అత్తగారూ?"

"నీక్షేమం కోరి నేను చెబుతూవుంటే నన్ను హేళన చేస్తావా? ఎన్నివిధాల చెప్పినా గంట నుంచి వకటే మాట. దిక్కుమాలిన వ్యవసాయం. ఇదెక్కడ వచ్చిందోయీ మమ్మల్ని యేడ్పించడానికి?"

"యేనొప్పులకీ పెదబొబ్బిలికీ యిందే ముందీ? వ్యవసాయం చేసేవాళ్ళంతా సిరిసంపదలతోటీ, పాడిపంటలతోటీ సుఖపడి ఆనందిస్తూవుంటే మీ కిప్పుడు యేడవవలసిరెందుకు వచ్చిందీ?"

"నీతో మాట్లాడ్డమే బుద్ధితక్కువ—"

కనకమ్మ అల్లునకు పెరుగుమానివేసి మజ్జిగ పడ్డించెను. "అవతారం పూర్తి అయింది" అని రామారావు సగసగము తిని లేచెను.

వెంటవచ్చిన పనివాఁడు రైలుసంచీ సర్దుచుండఁగా కనకమ్మ ధుమధుమ లాడుచు వాకిటిలోనికి వచ్చెను. "వెడుతున్నాను" అని అల్లుఁడు చెప్పఁగా ఆమె మఱింత ధుమధుమ లాడుచు

మాట్లాడకుండ లోపలకు బోయెను. "జరిమానా వేసింది కాదు నయమే" అని రామారావు బయలు దేరి వెడలి పోయెను.

౪

“మంగలాడికి బదులు పాలికాపా వెంట కావడం? ఛీ! ఈపిల్లాడి మొగం గుణాలు మారి దాకా మాడచూడదు” అని కనకమ్మ అనుకొనియెను. “అన్నివిధాల చెప్పినప్పుడేనా వినఁగూడదూ? అంత పెంకితనమా? నామాటకి అడ్డు చెప్పి యే చెఱువు నీళ్లు తాగుతాడో చూస్తాను” అని కూడ నామె యనుకొనియెను. ఆమె తమ పరువునకు తగని సంబంధం వచ్చె నేమో యని తహతహ పడెను. “తన అన్నలు పెద్దవుద్యోగాలు చేస్తూవుండడం చూస్తూవుండిన్నీ బుద్ధి తెచ్చుకోనిఆపిల్లాడితో నాపిల్ల యెలా కాపరం చేస్తుందీ!” అని పరితపించెను. “మహారాజులాంటి తహసీలుదారు కడుపునబుట్టి అధికారుల యెదుట కోతిలాగ వంగివంగి సలాము చేయవలసిన వ్యవసాయదారుకి పెళ్లాము కావడానికి నాపిల్ల పూర్వజన్మంలో యెంత పాపం చేసుకుందో” అని కలవరపడజొచ్చెను. తుదకు ఆమె వెంకటలక్ష్మి కీసంబంధమును గుఱిర్చిన తన తమ్ముఁడు అగు సూరయ్యను రాయవరము పంపి బుద్ధి చెప్పించిన నేమయిన ప్రయోజనము కలుగునేమో యని యత్నము చేసెను.

యుక్తసమయమున సూరయ్య రాయవరము వచ్చెను. అప్పుడు రామారావు పొలములో ఆకుమడికి నూతినీరు తోడించుచుండెను. సూరయ్య అక్కడికే పోయి మాటలో మాట కలిపి దిగతీత ప్రారంభించెను. “మీరిందుకోసమే వచ్చారని నాకు తెలుసును. స్వయంగా కష్టపడి రావడం యెందుకూ? మీఅభిప్రాయం వక వుత్తరంలో రాసి తెలుపఁగూడదూ? దానికీ, దీనికీగూడా జవాబు వకటే. నేను వ్యవసాయం మానను. వ్యవసాయవృత్తిని చూసి మీఅక్కగారు అంత వుండి పడవలసిన కారణం లేదు. ఆవిడ ఉద్యోగానికిచ్చు గౌరవాన్ని వ్యవసాయానికీ, వ్యవసాయానికి ఆరోపించే నైచ్యాన్ని ఉద్యోగానికి నేను ఆరోపిస్తున్నాను. తహసీలుదారుగారైన తన భర్తతో తరుచు ప్రతీ మకాముకీ పల్లకీమీద వెళ్లి వైభవాన్ని అనుభవించిన ఆవిడ నావంటి అల్లుడు దొరకినందుకు నేఁడు చాలా సిగ్గుపడుతోంది. నేనేమి చేయఁగలనూ? తన కిష్టం లేని వృత్తిలో నేను ప్రవేశించినందుకు ఆమె యెంత విచారిస్తూ వుందో ఇలాంటి మంచి వృత్తిలో ప్రవేశించినందుకు నేనంతకంటె ఆనందిస్తున్నాను. చూశారా తేడా? నా ఆనందం ఆమెకి విచారకారణం అయింది. ఆమె విచారం నాకు లజ్జాకారణం అయింది. చిన్నతనం నుంచీ వొకళ్లమీద అధికారం చెలాయించడానికి అలవాటు పడినది కనక ఆవిడ నామీద తన అధికారం చెలాయించదలచి లాభం లేకపోగా పరాభవించింది. అయితే యిందుకు ప్రతిక్రియగా మళ్ళీ నేను ఆమెను పరాభవించదలుచుకోలేదు. ఆవిడ నాకు మర్యాద చేయనక్కర్లేదు. నాకు బహుమతీలు ఇవ్వనక్కర్లేదు. నాభార్యకు నావృత్తిమీద అసహ్యం కలిగించకుండా వుంటే అంతే చాలు. ఈవిషయం మీరు ఆవిడతో గట్టిగా చెప్పడం కంటే మీరు చేయగల వుపకారం లేదు. మీమేనకోడల్ని [illegible] నాకు ఇవ్వదలచిన సంగతి మానాన్నతో చెప్పి సంబంధం కుదర్చడానికి మొదట మీరే వచ్చారు. కనక మీతో యీ సంగతి చెప్పేను.” అని రామారావు ఖండితముగ ప్రత్యుత్తర మిచ్చెను.

సూరయ్య స్తబ్ధుఁడయ్యెను. “ఎంత తొందర పడిందీ అక్కయ్య!” అని యనుకొనుచు ఉలికి పడి రామారావు యెడల ఆమె చేసిన పరాభవము

యొక్క పరిమితిని ఊహించుకొని అతని హృదయమున బాగరిత మగుచున్న అసంతృప్తి యెట్లు పరిణమించునో యని భయపడుచు వెడలిపోయెను.

౫

కనకమ్మకు గోరుచుట్టుమీద రోకలిపోటు పడిన ట్లయ్యెను. సంతాపము, పరాభవము, విచారము, ఈడుపు, దుఃఖము, క్రోధము నొక్కమాఱుగ విజృంభించి యామె నుక్కిరిబిక్కిరి గావించెను. మిన్నంటు మేడమీద నుండి యాకస్మికముగ నేలబడు గుడిసెలో పడిపోయిన సంపద్గర్వాంధుడు లోకుల మొగము చూచుట కెంత సిగ్గుపడునో ఆమె కంత సిగ్గు తోచెను.

వారముదినములలో ఈసంగతి యెరుగువారు గు వారికి తెలిసెను. కొందఱు కనకమ్మ రాణితనమును నిందింపజొచ్చిరి. "ఇదేమి చిత్రమమ్మా? అల్లుడు వ్యవసాయం చేస్తే అత్తగారు మొత్తుకోవాలి టమ్మా" యని కొందఱాశ్చర్యపడసాగిరి. "అత్తగారి పెంకితనానికీ ఈఅల్లుడు పట్టుదలకీ సరిపోయింది." అని కొందఱు తీర్మానము చేయసాగిరి. సమీపమున నున్న ఉద్యోగుల భార్యలు వేంకటలక్ష్మిని గుఱించి "దురదృష్టవంతురాలు" అని తలచి తమ భాగధేయములను పొగడుకొనజొచ్చిరి. కనకమ్మశత్రువులామెకు ప్రాయశ్చిత్తమైన దని సంతసింపజొచ్చిరి.

ఇవి యన్నియు కనకమ్మ చెవిని బడెను. "ఇంతకంటే చచ్చిపోవడం మంచిది" అని యామె తహతహపడెను. ఒకనాడు ఆమె ఈవిచారమువలన కుమిలిపోవుచుండగా వేంకటలక్ష్మి వచ్చి "అమ్మా! తల దువ్వనా టే?" యని యడిగెను. దానిమీద కనకమ్మ హృదయము చేయివెట్టి కలచిన ట్లయ్యెను. "నీ పాపం బద్దలైపోయింది. నీసుఖమూ, నీయానందమూ, నీగౌరవమూ మంటగలసి పోయాయి. దైవం నిన్ను తోడివారిలో తల యెత్తుకోకుండా చేశాడు. నీయాశలూ, నీకోరికలూ, నీతలపులూ, నీకల్పనలూ విచ్చుమాలిపోయాయి. ఈడులేని నీయందమూ, జోడులేని నీచాకచక్యమూ, పొంగిపోయే నీలావణ్యమూ అడవిలో కాసిన వెన్నెలలు అయిపోయినాయి. ఇకనువ్వు తలదువ్వుకోవడం యెందుకూ? నువ్వు కాకిముక్కుకు కట్టిన దొండపండువై పోయావు. నీ మొగుడు ఇంత మూర్ఖుడై పోతాడని యెవ రనుకున్నారూ? మహారాజు కడుపున బుట్టిన నువ్వు వ్యవసాయదారు పెళ్లానివౌతా వని యెవరు అనుకున్నారూ? నువ్వింత నిర్భాగ్యురాలవై పోతా వని యెవరికి తోచిందీ? ఓదరిద్రగొట్టు పెద్దమ్మా, నువ్వు పుట్టకే నాపసుపూ, కుంకుమా పోయాయి. నామంగళసూత్రం తెగిపోయింది. నావైభవమూ, నాభోగమూ, నాయానందమూ నీటగలసి పోయాయి" అనియామె విజృంభించెను.

అది చూచి వేంకటలక్ష్మి బెదరిపోయెను. ఆమె కడుపు చెక్కలైపోయెను. వెంటనే నిలువలేక "నే నేం చేశానే?" యని మొదలంటు నేలగూలిన చెట్టువోలె కూలబడి "నన్ను తిట్టడం యెందుకూ?" అని రోదనము ప్రారంభించెను. అది చూచి కనకమ్మ కొంచెము సేపు తోకత్రొక్కిన త్రాచువలె బుస్సలు కొట్టెను; కాని కోమార్తను లేవనెత్తి "ఏడువకమ్మా! ఏంచెయ్యనూ? మనం చేసుకున్న పాపం యిలా కట్టి కుడుపుతోంది. మనం పూర్వజన్మంలో చేసుకున్న పాపంకొద్దీ నీకు అక్కో యీవాడు దాపరించేడు. అయితేనే. నీకు వచ్చిన లోపం యేమీ లేదు. నేను నీకష్టాన్ని చూడలేను. నీగౌరవాన్ని పోగొట్టలేను. నువ్విలాకోయవాడితో — అమంగళివాడితో కాపురం చెయ్యనక్కర్లేదు. ఇక్కడే వుండి నువ్వే సౌభాగ్యం అంతా అనుభవించు. ఈమేడా, భోగాలూ, రొక్కమూ, అంతా నీదే. అనుచుడికి ఇక్కడ వుంటే నువ్వు పరాభవం చెయ్యి. వాడి సౌఖ్యాన్నీ, వాడిఆనందాన్నీ, ఇక్కడ వుండే నువ్వు బగ్గికెయ్యి. వాడి ఇక్కడ వుండే

నాగరఖండము

అజీర్ణములకు అగ్నిమాంద్యమునకు ఇది సిద్ధౌషధము. కడుపునొప్పి, కడుపుఉబ్బరము, మలబంధము, ఒడలునొప్పి, దప్పి, తాపము, ఓకిరింత, ఎక్కిళ్లు, పుల్లత్రేపులు, ఒడలు బరువుగానుండుట మున్నగు సకలదోషములను తొలగించును. అజీర్ణము అగ్నిమాంద్యము ఎంత తీవ్రముగ నుండినను ఒక్క మాసము సేవించినచో మరల ఎన్నటికిని తలచూపవు. తినిన పదార్థములను జీర్ణముచేసి రక్తమును వృద్ధిచేసి దేహదార్ఢ్యమును కలిగించుటలో ఇది చాల ప్రఖ్యాతి వహించినది. నెలదినములమందు 2—8—0

సారస్వతారిష్టము

గొప్పరసాయనము. మెదటికి బలము నిచ్చి జ్ఞాపకశక్తిని హెచ్చించుటలో పేరు పొందినది. ఇంద్రియ దౌర్బల్యమును పోగొట్టును. ఆయుష్షును హెచ్చించి తేజస్సు కలిగించును. స్వరకార్కశ్యమును ముద్దమాటలను పోగొట్టును. మిక్కిలి చదువుట, పాడుట, యోచించుట, వ్రాయుట, యీ పనుల వలన క్షీణించిన జ్ఞాపకశక్తిని మరల వృద్ధిచేయును. రెండుమాసములు సేవించిన మెదటికి సంబంధించిన సకల జాడ్యములు తొలగిపోవును.

8 ఔన్సులు 1—4—0

మోహనగుటికలు

నీవు సంగీతము పాడెదవా? ఉపన్యాసము చేసెదవా? పురాణము చెప్పెదవా? హరికథా కాలక్షేపము చేయుదువా? నాటకములలో వేషములు వేయుదువా? చిలుకవలె మాట్లాడగోరెదవా? అట్లయిన మా మోహనగుటికల నుపయోగింపుము. పూటకొకటి రెండుమాత్రలు నోటిలో వేసికొని కరుగనిచ్చి ద్రవము మ్రింగినచో సమయమునకు కంఠము బొంగురు పోయినవారికి చాల మంచిపని చేయును. నోటిదుర్వాసనను తొలగించి రుచి పుట్టించును.

30 మాత్రలు 0—8—0

భృంగామలకతైలము

శిరస్సునకు ఉపయోగించు తైలములకిది రాణి. మెదటికి బలముకలిగించును. కండ్లకు చలువ చేయును. తల నరములకు బలము ఇచ్చును. చుండును చేరనీయదు. శిరోజములను తెల్లబడనీయదు. మాడపోట్లను మాపి తలనొప్పిని తగ్గించును. అధికనిద్రను పోనాడి సుఖనిద్రను కలిగించును. తలంటులకు పుట్టినది.

4 ఔన్సులు 1—0—0

విరేచనవటి

మాత్రకొకటి రెండు సుఖవిరేచనము లగును. కడుపునొప్పి, వికారము మున్నగునవి ఏమియు నుండవు. విరేచన మయిన తరువాత కాళ్లులాగుట, నీరసము, ప్రాలుమాలిక మున్నగునవి కలుగవు. మాత్రవేసికొనిన రెండు గంటలలో విరేచనమగును. పిల్లలకుగూడవాడవచ్చును. 30 మాత్రలు 0—8—0

శారిబాద్యాసవము

సవాయికి రసదోషమునకు వజ్రాయుధము

సవాయి ఘోరమైనవ్యాధి. ఇది జీర్ణించినచో కుష్ఠువు, వాతరక్తము, పక్షవాతము మున్నగునవి కలుగును. ఆసవాయికులు కొందరు బూటకపు వైద్యుల చేతులలోబడి రసమును తిందురు. ఇంతకంటె అపాయము లేదు. ఈ శారిబాద్యాసవము సవాయికిని, రసదోషమునకును సాటిలేనిమందు. సవాయి తగిలినవెంటనే వాడినచో వారము దినములలో వ్యాధిని తొలగించును. 8 ఔన్సులు 1—4—0

శ్రీ పాదవారి రక్తాక్షి పంచాంగము

స్త్రీలకును బాలికలకును సుబోధ మగు పద్ధతి

ఆంధ్ర దేశమున పంచాంగ ప్రకటనలో అపూర్వమార్గము

తెలుగు దేశమునం దంతటను ప్రఖ్యాతమైన పంచాంగము. దిన దినావసరము లగు అనేక ధర్మశాస్త్రవిషయములు సుబోధ మగు శైలిలో వ్రాయబడినవి. ఈపంచాంగము చేత నన్నచో ఏధర్మసందేహము వచ్చినను ఏపండితునివద్దకును ఏపురోహితుని వద్దకును వెళ్లనక్కరలేదు. స్త్రీలుగూడ అట్టిసందేహములను స్వయముగ తీర్చుకోవచ్చును. ఒక పంచాంగమువెల 0—2—0 నాలుగుప్రతులకు తక్కువ వీ. పీ. చేయబడవు. ఒకప్రతి కావలయువారు ౦—3—౦ ల పోస్టుచీట్లుపంపవలెను. రెండుప్రతులకు ౦—౬—౦ పోస్టుచీట్లు పంపవలెను. వారికి పంచాంగములు అందకున్న పూచీలేదు.

మీకు ఒక పంచాంగము ఉచితముగా కావలెనా?

అయితే మా ప్రబుద్ధాంధ్రపత్రికకు చందాదారుగానుండుము. పత్రికచందా సంవత్సరమునకు ౨—౦—౦ ఇందలివ్యాఖ్యానముల శైలియు పద్ధతియుచూచి అనేకు లాశ్చర్యపడి పొగడియున్నారు. పంచాగంములు డిసెంబరు నెలాఖరునకు సిద్ధముగా నుండును.

నృపవల్లభ రసము

గ్రహణికి ఇది దివ్యౌషధము. అతిసారమునకుగూడ చాల ఉపయోగకరము. అనుపాన భేదములతో వాడినచో అనేకజాడ్యములను కుదుర్చును. రసాయనము. ఇంద్రియ దౌర్బల్యమును పోనాడి కామోద్దీపనము కలిగించును. శరీరకాంతిని పెంచును. 30మాత్రలు 1—0—0

గంధర్వఫార్మసీ—రాయవరము—గోదావరిజిల్లా

ఏమేమో పనులు చేసి విసుపు కలిగినపుడును,

ఏమియు పనిలేక నిర్వ్యాపారముగా నున్నపుడును,

అనేక కారణములవలన మనస్సునకు ఉల్లాస మనవసరమైనపుడును

నవీనకవితా పద్ధతులను ఎఱుంగగోరునపుడును

రసజగత్తులో

విహరింప గోరిక కలిగినపుడును

పురుషు లందఱును—ముఖ్యముగా స్త్రీలును

చదువవలసిన గ్రంథము

ఏది అనిన

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రులవారిచే

రచియింపబడిన

పూలదండ

అను చిన్నకథల సంపుటమును

మీకు పరిచయము చేయుచున్నాము

అందున్నవి అన్నియు

చిన్నకథలే. అన్నియు పీయూషతరంగితములే

ప్రబుద్ధాంధ్ర చందాదారులకు	1—0—0	పోస్టేజీ వేఱు
ఇతరులకు	1—4—0	

కలాభివర్ధనీపరిషత్తు

ఇన్నీసుపేట రాజమహేంద్రవరము

శ్రీయుత అయినాపురపు సుందరరామయ్యగారి

నాటకములు		నవలలు	
1. గుల్బకావలి	1—0—0	1. హంసయాన	0—2—0
2. పసణాబకావలి	0—12—0	2. పద్మిని	0—2—0
3. బంగళాబకావళి	1—0—0	3. మీరాబాయి	0—2—0
4. లాలుగోహరు	0—10—0	4. కృష్ణకుమారి	0—2—0
5. ప్రతిజ్ఞాపాండవము	0—12—0	5. ధనార్జన	0—2—0
6. ఊర్వశీశాపవిమోచనము	0—12—0	6. సుందరసునీతి	0—3—6
7. ప్రతిజ్ఞాయూదకము	0—10—0	7. పుష్కరమహాత్మ్యము	0—2—0
8. గర్వభంగము	0—10—9	8. ఎవరు కాలితన్ని కుడిచెంపముద్దు	0—2—6
9. శ్రీకృష్ణవిలాసము	0—10—0		
10. వాసంతిక	0—10—0	9. ఈతఁడు నామగఁడు అతఁడు నామాతులమగఁడు	0—2—0
11. రత్నమాల	0—6—0		
మొత్తము.	7—10—0	మొత్తము.	1—4—0

☞ 11 నాటకములొకేసారి కొనువారికి రు 6-8-0 కు ఇవ్వబడును
9 నవలలు ఒకేసారి కొనువారికి రు 1-0-0 కి యివ్వబడును
నాటకములు 11 నవలలు 9 వెరశి 20 పుస్తకములొకేసారికొనువారికి రు 7-0-0 లకుయివ్వబడును కమీషను లేదు

వేంకటరమణ అండుకో
కొమరిపాలెం, గోదావరి.

సరస్వతిగ్రంథమండలి
రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు—నవలలు

మనోహరమైన బొమ్మలతో-ముద్దులొలుకు క్యాలికోబైండుతో

రెండుమాసముల కొక్కటిగా వెలువడుచుండును.

ఇందువఱకు ప్రకటింపఁబడిన గ్రంథములు:—చిత్రపటశోభితములు

పుస్తకము పేరు	చందాదారులకు	ఇతరులకు	పుస్తకము పేరు	చందాదారులకు	ఇతరులకు
హేమసుందరి	రు 1-0-0	రు 1-8-0	మార్కండేయనాటకము	0-8-0	0-12-
చోరశిఖామణి	1-0-0	1-8-0	అహల్యాశాప	0-8-0	0-12-
లక్ష్మీప్రసాదము	1-0-0	1-8-0	విమోచనము		
హాస్యరహస్యము	1-0-0	1-8-0	మృత్యురంగిణి	0-8-0	0-12-
ఫాస్టు (మొదటిభాగము)	1-0-0	1-8-0	అభాగిని	0-8-0	0-12-
ఫాస్టు (రెండవభాగము)	1-0-0	1-8-0	ఛద్మవేషి	0-8-0	0-12-
సమున్నతి	1-0-0	1-8-0	విదురనియుపదేశములు	0-8-0	1- 0-
చిన్నకోడలు	1-0-0	1-8-0	కాంచనమాల	0-8-0	1- 0-

కిరాతారిష్టము

జ్వరములను రూపు మాపుటలో నేలవేమునకు గల సామర్థ్యము ఆంధ్రదేశమున అందరు నెఱుంగుదురు. ఈకిరాతారిష్టము ఇతరౌషధములకు లొంగని మొండిజ్వరములను తొలగించుటలో ప్రఖ్యాతి నందియున్నది.

చలిజ్వరములు, మన్యజ్వరములు పాళీజ్వరములు, విషమజ్వరములు, జీర్ణజ్వరములు, సన్నిపాతజ్వరములు, వీనికి ఇది వజ్రాయుధము. యకృత్తు, ప్లీహ-వీనికి సంబంధించిన బాధలలోఁగూడ పనిచేయును.

శ్లేష్మజ్వరమును తొలఁగించుటలో దీనికి అసాధారణ శక్తి కలదు. చర్మవ్యాధులలో మంచిపనిచేయును. అపారమైన అగ్నిదీప్తిని కలిగించుట యందును, రక్తమును శుద్ధిచేయుటయందును ఇది సాటిలేనిది. పౌను రు 1—8—0

భృంగామలకతైలము

శిరోవ్యాధులకు

శిరస్నానకు ఉపయోగించు తైలముల కన్నిటికిని ఇది శిరోమణి. దీనివలన పోని శిరోరోగములు లేవు. ఇది మెదటికి బలము కలిగించును. కండ్లకు చలువచేయును. తల నరములకు బలము నిచ్చును. నేత్రవ్యాధులను శాంతింపజేయును. చుండ్రును చేరనీయదు. శిరోజములను తెల్లబడనీయదు. మాడపోట్లను మాపి తలమంటను తొలగించును. అధికనిద్రను పోనాడి సుఖనిద్ర కలిగించును. వేసవిలో అందఱకు నిది అత్యావసరము. తలంటులకు పుట్టినది. వెల సీసా రు 1—0—0

గంధర్వఫార్మసీ—రాజమహేంద్రవరము

విరేచనవటి

మాత్రలొకటిగాని రెండుగాని సుఖవిరేచనము అగును. వికారముపెట్టదు. విరేచనము అయినతరువాత నీరసము, కాళ్ళు లాగుట, వాంతియుగూ లిక మున్నగునవి యేమియు కలుగవు. పిల్లలు సుకుమారులుగూడ వాడవచ్చును. మలబంధము ఎంతగా నున్నను విరేచనము అగును గాని బాధ పెట్టదు. 50 మాత్రలు 0—8—0

కూష్మాండలేహ్యము

రక్తపిత్తమునకు రాజౌషధము

వేడిని పోనాడి సత్వాకరను నిగ్రహించి మనస్సునకు ఆరాటమును తొలగించుటలో ఇది సాటి లేనిది. పైత్యమువలన కన్నులు తిరుగుటను, శస్త్రాభిఘాతములవలన కలిగిన వ్యధను ఇది రూపుమాపును. ఎండిపోవుచుండెడి పిల్లలకు, పెద్దలకు, స్త్రీలకు, పురుషులకు సంజీవివంటిది. క్షయ, పొడిదగ్గులు గలవారికి చాల మంచిది. పిదాహమును తగ్గించును. ఆమాశయమున కెగదట్టిన అన్నరసమును శరీరమునకు ఇంకును. ఊపిరితిత్తులను మంచి స్థితిలో నుంచును. స్త్రీసంగమమున కిచ్చు ధాతువృద్ధి, బలము— వీనిని కలుగజేయును.

ఈపైని ఉదహరించిన బాధలను

అన్నిటిని స్వయముగ కూడ తొలగించుటయందును, కూష్మాండ లేహ్యమును భోజనమునకు పావుగంట ముందు వాడి భోజనమైన వెంటనే వాడినచో అతిశీఘ్రముగ పనిచేయుట యందును ఉశీరాసవము చాల ప్రఖ్యాతి బడసియున్నది. కండ్లమంట, మెరుపు, తలనొప్పి మున్నగు బాధలనుగూడ ఈరెండును అతిసులభముగా తొలగించును.

ఈవ్యాధులకు స్వర్ణవంగము మఱియొక అమోఘౌషధము. దానిని ద్రాక్షారిష్టముతోగాని, ఉశీరాసవముతోగాని వాడేది.

కూష్మాండలేహ్యము	డబ్బా	2—8—0
ఉశీరాసవము	పౌను	1—8—0
స్వర్ణవంగము	తులము	3—0—0

గంధర్వఫార్మసీ— రాజమహేంద్రవరము

Reg. No. M. 1494

గంధర్వకళ

గొప్ప రసాయనములలో ఉత్తమోత్తమము. చాల ప్రఖ్యాతి వహించినది. అనేకులకు సంసారసుఖము నొసఁగినది. ప్రశంసలకు పాత్రమైనది.

ఇది ఆకలిని పెంచి, జీర్ణశక్తిని వృద్ధి చేసి రక్తమును శుభ్రపరచి నరములకు బలము నిచ్చి, వీర్యమును వృద్ధిచేసి దృఢపరచి, పుంస్త్వమును, కలిగించి ఆనందమును కలిగించును. కీళ్ళనొప్పులు, తిమ్మెరలు, చర్మవ్యాధులు నాపోడుటలో ప్రత్యేక శక్తి కలది. సవామేహములమీద ఇది చేయు పని అసాధారణమైనది. బాలెంతరాండ్రకు అమృతోపమానము.

పథ్యము లేదు. నిత్యము సేవించుచుండిన శిరోజములు తెల్లబడవు. యౌవనమును పోనీయదు. ఏవ్యాధిని చేరనీయదు. బిడ్డలు బ్రతుకని స్త్రీలు, మృతశిశువులను గను స్త్రీలు· తరుచు కూతుళ్ళనేకను స్త్రీలు, గర్భము నిలువని స్త్రీలు— వీరికి వరప్రసాదము.

30 తులములు (నెలమందు) రూ 3—0—0

మలయచందనము

సెగవ్యాధిచే బాధపడువారికి మామలయచందనము నాలుగు వందల సంవత్సరములనుండి గురుపరంపరాక్రమముగ వాడఁబడుచున్నది. రాజకుటుంబములలో వాడుటకు కనిపెట్టఁబడినది; గావుననే పథ్యము లేదు. పిచికారీతో పని లేదు. తెలుపు, ఎఱుపు, పచ్చసెగలకు ఇదిరామబాణము. సెగతగిలినట్లు మందుపుచ్చుకొనుచున్నట్లు ఎవరికిని తెలియదు, సెగరోగమునకు

మ ల య చ ం ద న ము

ఒకటే సాటిలేని మందు. అనేకవైద్యులు సొంతమందులను విడిచి మలయచందనము వాడుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. పోటీలలో నెగ్గినది. అనేక యోగ్యతాపత్రములను పొందినది. కేవలము మూలికాయోగము, ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుము.

వెల డబ్బా 2—4—0

పండిత శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రిగారు
ప్రొప్రయిటరు, గంధర్వఫార్మసీ— రాజమహేంద్రవరము

రాజమహేంద్రవరమున శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రిత
పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపఁబడినది. 1925